# ప్రజాపాలన


చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 12 సంచిక 113 విశాఖపట్నం గురువారం 7 జనవరి 2021 8 పేజీలు వెల : 5.00


## మూగ, బధిర యువతికి మోదీ లేఖ



**న్యూఢిల్లీ, జనవరి 6 (ప్రజాపాలన) :** దీపావళి పండగనాడు మోదీ చిత్రంతో రంగుల ముగ్గు వేసి ఆ చిత్రాన్ని పంపిన ఓ మూగ, బధిర యువతికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యుత్తరం పంపారు. ఆ యువతి కళను అభినందించిన ప్రధాని.. జీవితంలో ఎదురయ్యే సవాళ్లతో స్థిరంగా పోరాడటమే నిజమైన విజయమంటూ ఆమెలో స్ఫూర్తిని నింపారు. గుజరాత్‌లోని సూరత్‌కు చెందిన 23ఏళ్ల వందనకు పుట్టుకతోనే వినికిడిలోపం ఉంది. మాటలు కూడా రాలేదు. చిన్నప్పటి నుంచి పెయింటింగ్‌పై ఆసక్తి ఉన్న ఆమె.. కోచింగ్ సెంటర్లో శిక్షణ తీసుకుంటున్నారు. గతేడాది నవంబరులో దీపావళి పండగను పురస్కరించుకుని నరేంద్రమోదీ చిత్రంతో ముగ్గువేసిన ఆమె.. ఆ చిత్రాన్ని ప్రధానికి పంపారు. ఈ చిత్రాన్ని చూసి ముచ్చటపడిన మోదీ.. ఆమెకు తాజాగా ప్రత్యుత్తరం పంపారు. 'జీవితంలో అడ్డంకులు, సవాళ్లు ఎదురవుతూనే ఉంటాయి. కానీ అలాంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ వెనుక డుగు వేయకుండా స్థిరంగా పోరాడటమే నిజమైన విజయం' అని ప్రధాని ఆమెను ప్రోత్సహించారు. వందనకు మంచి భవిష్యత్తు లభించాలని, కళారంగంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మోదీ ఆకాంక్షించారు. ప్రధాని నుంచి ఉత్తరం రావడంతో తన సోదరి ఎంతో ఆనందపడ్డారని వందన సోదరుడు కిషన్‌భాయ్ పటేల్ తెలిపారు. మోదీ నుంచి ఆమె ఎంతో స్ఫూర్తి పొందారని తెలిపారు.

## చల్లా కుటుంబ సభ్యులకు సీఎం జగన్ పరామర్శ



**కర్నూలు, జనవరి 6 (ప్రజాపాలన) :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కర్నూలు జిల్లా అవుకు చేరుకొని.. కరోనాతో ఇటీవల మృతి చెందిన దివంగత ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సీఎం జిల్లా పర్యటన నేపథ్యంలో అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లను చేసింది. కాగా, చల్లా రామకృష్ణారెడ్డి హైదరాబాద్‌లోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా సీఎం పర్యటనలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి, గుమ్మనూరు జయరాం, స్థానిక బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, శాసన మండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి, పాణ్యం మాజీ శాసన సభ్యుడు బిజ్జం పార్థ సారధి రెడ్డి, బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డి ఉన్నారు.

## ఏపీ సర్కారుకు అంత భయమెందుకు?

### జనసేన అధినేత పవన్ కల్యాణ్



**అమరావతి, జనవరి 6 (ప్రజాపాలన) :** ఏపీలో జరుగుతున్న దేవాలయాల దాడులపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ మరోసారి రియాక్టు అయ్యారు. గడిచిన రెండేళ్ల వ్యవధిలో రాష్ట్రంలోని వందకు పైగా దేవాలయాలపై దాడులు జరిగినట్లుగా ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో రథాల్ని దగ్ధం చేయటం.. దేవతామూర్తుల విగ్రహాల ధ్వంసం చేస్తున్నారని.. ఈ ఆరా చకం మీద మాట్లాడితే.. ప్రతిపక్షాలు రాజకీయ గెరిల్లా వార్ ఫేర్ నడిపిస్తున్నాయంటూ సీఎంజగన్ వ్యాఖ్యానించటంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. జగన్ ఇలా మాట్లాడటం బాధ్యత నుంచి తప్పించుకోవటమే అన్న ఆయన.. "సీఎం స్థానంలో ఉన్న ఆయన ఆధారాలు లేకుండా మాట్లాడితే జనం హర్షించరు. సోషల్ మీడియాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ

మిగతా 2లో..

## చైనా తీరుపై డబ్ల్యూహెచ్‌వో అసహనం!





**జెనీవా, జనవరి 6 :** చైనా తీరుపై ప్రపంచ ఆరోగ్య సంస్థ అసహనం వ్యక్తం చేసింది. కరోనా మహమ్మారి మూలాలపై పరిశోధనకు సిద్ధమైన సంస్థ సభ్యులకు చైనాలోకి ప్రవేశించేందుకు చివరి నిమిషం వరకు అనుమతులు జారీ చేయలేదు. దీనిపై డబ్ల్యూహెచ్‌వో చీఫ్ టెడ్రోస్ అధానోమ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వివిధ దేశాల నుంచి నిపుణులు ఇప్పటికే చైనాకు బయలు దేరారని తెలిపారు. వారిలో ఏ ఒక్కరికీ చైనా ఇంత వరకు అనుమతులు జారీ చేయలేదని వెల్లడించారు. డబ్ల్యూహెచ్‌వో, చైనా ప్రభుత్వం కలిసే నిపుణుల బృంద పర్యటనకు ఏర్పాట్లు చేసినట్లు టెడ్రోస్ వివరించారు. "సభ్యులకు చైనా ప్రభుత్వం ఇంకా అనుమతులు ఇవ్వలేదని తెలిసి నేను చాలా నిరాశకు గురయ్యాను. ఇప్పటికే ఇద్దరు సభ్యు లు వారి గమ్యస్థానాల నుంచి బయలుదేరారు. చైనా అధికారులు ఇంకా ఎటువంటి ఏర్పాట్లు చేయలేదు. ఇప్పటికే నేను వారితో మాట్లాడా ను. ఈ పర్యటన డబ్ల్యూహెచ్‌వోతో పాటు అం తర్జాతీయ సమాజానికి ఎంతో కీలకం అని తెలి పాను" అని టెడ్రోస్ వెల్లడించారు. త్వరలోనే దీనికి అనుమతులు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వైరస్ పుట్టుకపై పరిశోధన జరిపేందుకు డబ్ల్యూహెచ్‌వో నిపుణుల బృందానికి అన్ని అనుమతులు ఇస్తామని గతంలో చైనా ప్రభుత్వం ప్రకటించింది. కరోనా వైరస్ వ్యాప్తి విషయంలో ప్రపంచ దేశాల నుంచి చైనా తీవ్ర స్థాయిలో విమర్శలు ఎదుర్కొంటున్న విషయం

మిగతా 2లో..

## "వాళ్ళ చేతులు నరకాలి"

### నందమూరి బాలకృష్ణ సంచలన కామెంట్స్ !!



**హిందూపురం, జనవరి 6 (ప్రజాపాలన) :** ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ జరుగుతున్న విగ్రహదాడుల చుట్టూ రాజకీయ వేడి పెరుగుతుంది. రామతీర్థం లో జరిగిన రాముడి విగ్రహ ధ్వంసం పై అన్నీ రాజకీయ పార్టీల నేతలు అందరూ కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తూ రామతీర్థంలో పర్యటనలు నిర్వహిస్తున్నారు. తాజాగా ఈ ఘటనపై ప్రముఖ సినీ నటుడు హిందూపురం ఎంఎల్ఏ నందమూరి బాలకృష్ణ స్పంధించారు. బుధవారం హిందూపురంలో పర్యటిస్తున్న ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హిందూ ఆలయాలపై దుండగులు ఉద్యేశ పూర్వకంగానే

మిగతా 2లో..

## రాష్ట్ర స్థాయి కోవిడ్ వ్యాక్సినేషన్ స్టీరింగ్ కమిటీ భేటీ



**అమరావతి, జనవరి 6 (ప్రజాపాలన) :** ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో రాష్ట్రస్థాయి కోవిడ్ వ్యాక్సినేషన్ స్టీరింగ్ కమిటీ బుధవారం భేటీ నిర్వహించింది. ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్ అధ్యక్షతన అధికారులతో నిర్వహించిన ఈ సమీక్షలో వ్యాక్సిన్ పంపిణీ సన్నద్ధతపై వైద్య, ఆరోగ్యశాఖ కమిషనర్ ప్రజెంటేషన్ అందించారు. కేంద్రం సూచనల మేరకు వ్యాక్సిన్ పంపిణీకి సిద్ధంగా ఉండాలని సీఎస్ అధికారులకు సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎస్ ఆదేశించారు. ఫ్రంట్ లైన్ వర్కర్ల డేటాను శాఖల వారీగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రతిశాఖకు నోడల్ ఆఫీసర్‌ను నియమించుకోవాలని తెలిపారు. తొలి విడతలో సుమారు కోటి మందికి వ్యాక్సిన్ ఇవ్వనున్నట్టు స్పష్టం చేశారు. పోలింగ్ బూత్ తరహాలో వ్యాక్సిన్ సెంటర్లను సిద్ధం చేస్తున్నట్టు వెల్లడించారు. వ్యాక్సిన్ పంపిణీపై మండల స్థాయిలో కంట్రోల్‌రూమ్‌ల ఏర్పాటుకు ఆదేశించారు.





## ఏం అభివృద్ధి జరిగిందో సీఎం చెప్పాలి: కన్నా



**గుంటూరు, జనవరి 6 (ప్రజాపాలన) :** రాష్ట్రంలో దేవాలయాలపై వరుస దాడుల వెనుక రాష్ట్ర ప్రభుత్వం అండదండలున్నాయని భాజపా సీనియర్ నేత, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఆరోపించారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో దేవాలయాలపై దాడులు జరగడం గర్హనీయమన్నారు. రామతీర్థం ఘటన, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు అరెస్టుకు నిరసనగా గుంటూరు కలెక్టరేట్ ఎదుట

మిగతా 2లో..

## మంత్రి అవంతి శ్రీనివాస్‌కు చేదు అనుభవం



**విశాఖ, జనవరి 6 (ప్రజాపాలన) :** పాడేరులో మంత్రి అవంతి శ్రీనివాస్‌కు చేదు అనుభవం ఎదురైంది. చింతలవీధిలో మంత్రి కారును కోవిడ్ వారియర్స్ అడ్డుకున్నారు. మూడు నెలల జీతాలు, తమ ఉద్యోగాలు తిరిగి ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. ఈ క్రమంలో కోవిడ్ మహిళా వారియర్స్ పై పోలీసులు దురుసుగా ప్రవర్తించడంతో కొద్దిసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. మంత్రి హామీ ఇవ్వడంతో కోవిడ్ వారియర్స్ వెనక్కి తగ్గారు.

## రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం



**న్యూఢిల్లీ, జనవరి 6 (ప్రజాపాలన) :** రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ అన్నారు. కేంద్రం తీసుకువచ్చిన నూతన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా నిరసన చేస్తున్న రైతులతో ఏడు సార్లు చర్చలు చేసిన ఆయన మరో మారు ఈ నెల 8వ తేదీన జరిగే చర్చల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ

మిగతా 2లో..

# చైనా తీరుపై డబ్ల్యూహెచ్‌వో అసహనం!

(మొదటిపేజీ తరువాయి)

తెలిసిందే. చైనా అజాగ్ర త్త, సమాచారాన్ని పంచుకోవడంలో కావాలని నిర్లక్ష్యం చేయడం వల్లే మహమ్మారి ప్రపంచం మొత్తాన్ని చుట్టేసిందన్న ఆరోపణలు ఉన్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనేక సార్లు కరోనా ను చైనా వైరస్‌గా అభివర్ణించారు. ఆస్ట్రేలియా, బ్రిటన్ సహా అనేక దేశాలు చైనాను దోషిగా ప్రకటించాయి. ఈ నేపథ్యంలో చైనా మరోసారి వివాదాస్పదంగా వ్యవహరించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

(మొదటిపేజీ తరువాయి)

వ్యవసాయ చట్టాలకు అనుకూలం గా ఉన్నరైతులను వ్యతిరేకిస్తున్నరైతులను కలిసి మాట్లాడనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం తీసుకువచ్చిన వ్యవసా య చట్టాలపై కొంత మంది ఆందోళన చేస్తున్నా రు. నిజానికి మా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. వ్యవసాయ చట్టాలకు మద్దతు ఇచ్చేవారిని వ్యతిరేకించే వారిని కలుస్తాం. ప్రస్తు తం ఆందోళన చేస్తున్నవారంతా మరోసారి ఆలోచిస్తారని అనుకుంటున్నాను. రైతు సంక్షే మం కోసం వారు పునరాలోచించాలి. తొందరలోనే వాళ్లు పరిష్కారానికి వస్తారని ఆశిస్తున్నాను" అని కేంద్ర మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ అన్నరు.

ఏడవ దశ చర్చలు విఫలమైన తర్వాత.. 7వ తేదీని ఢిల్లీ సమీపంలోని నాలుగు సరిహద్దులో ట్రాక్టర్లతో ర్యాలీ చేపట్టనున్నట్లు రైతులు ప్రకటించారు. ఎనిమిదవ దశ చర్చలకు ఒక రోజు ముందునే ఈ ర్యాలీ చేపట్టడం ద్వా రా తర్వాతి జరిగే చర్చలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు రైతులు ప్రయత్నిస్తున్నారు.

## 'వాళ్ళ చేతులు నరకాలి'

(మొదటిపేజీ తరువాయి)

దాడులు చేస్తూ విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు. దేవుడి విగ్రహాలపై ఇలా కక్ష్య పూరిత రాజకీయాలు చెయ్యడం చాలా కిరాతకమని ఆయన మండి పడ్డారు. ఈ ఘటనను పూర్తిగా ఖండిస్తున్నట్టు తెలిపారు. అంతేకాదు విగ్రాహాలను ధ్వంసం చేస్తున్న వారి చేతులు ఖండించాలని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోని దాదాపుగా 127 గుళ్లపై అనేక రకాల దాడులు జరిగాయన్నారు. విజయవాడ ఇంద్రకీలాద్రిలో రథంపై మూడు వెండి సింహాలు దొగిలించినప్పుడు, దానిపై ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని అన్నాడు. అంతర్వేధిలో రథం దగ్ధం.. శ్రీరాముడు, సీత విగ్రహాల ధ్వంసం ఇలా చాలా జరుగుతున్నాయని మండిపడ్డారు. అయిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఒక్క అవకాశం ఇవ్వమంటే ప్రజలు ఇచ్చారని, అయితే అధికారం లోకి వచ్చిన తరువాత ప్రజల సమస్యలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. మరి ఇలా అయితే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందా? అని బాలయ్య ప్రశ్నించారు. ఒకసారి మనమంతా ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో యువత, రైతులు, కార్మికులు.. అందరూ అన్ని రకాలుగా ఇబ్బం దులు పడుతున్నారని.. వినాశకాలే విపరీత బుద్ధి అని, వైసీపీ పభుత్వం పతనం అయ్యే రోజులు దగర్లోనే ఉన్నాయని బాలకృష్ణ వ్యాఖ్యానించారు.

## ఏం అభివృద్ధి జరిగిందో సీఎం చెప్పాలి: కన్నా

(మొదటిపేజీ తరువాయి)

భాజపా ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో కన్నా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైకాపా ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో 127 ఘటనలు జరిగితే ఇప్పటి వరకు ఒక్కరిని కూడా అరెస్టు చేయకపోగా.. మంత్రులు ఎదురుదాడులు చేస్తూ తప్పులు కప్పి పుచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారని కన్నా మండిపడ్డారు. రాష్ట్రంలో మతమార్పిడులు యథేచ్ఛగా సాగుతున్నాయని.. వాటిని రాష్ట్ర ప్రభుత్వమే ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. హిందూ మతాన్ని, ధర్మాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. అదేవిధంగా దేవాలయాలపై దాడుల అంశంతో ప్రతిపక్షాలు అభివృద్ధిని అడ్డుకుంటున్నాయన్న సీఎం జగన్ వ్యాఖ్యలపై ఆయన ఘాటుగా స్పందించారు. రాష్ట్రంలో ఎక్కడ.. ఏం అభివృద్ధి జరిగిందో సీఎం చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఏపీ సర్కారుకు అంత భయమెందుకు?

(మొదటిపేజీ తరువాయి)

నేతలపై పోస్టులు పెట్టే వ్యవహారంలో పోలీసులు అత్యు త్సాహంతో కేసులు పెట్టేస్తారు. ఆలయాల్లో విగ్రహాల్ని ధ్వంసం చేసే వారిని పట్టుకోలేక పోవటం విడ్డూరం" అని మండిపడ్డారు. జగన్ ను అత్యంత శక్తివంతులుగా పోల్చిన పవన్ కల్యాణ్.. వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. 'మీరు ఎంతటి శక్తివంతులో దేశ ప్రజలందరికి తెలుసు. మీపై గెరిల్లా వార్ ఫేర్ చేయటానికి ఎవరు సాహసిస్తారు? 151 మంది ఎమ్మెల్యేలు.. 22 మంది ఎంపీలు.. 115 మంది ఐపీఎస్ లు.. మరో 115 మంది అదనపు ఎస్పీలు.. వేలాది మంది పోలీసులు మీ చేతుల్లో ఉన్నారు. ఇంత మంది ఉండి కూడా విగ్రహాల్ని ధ్వంసం చేసే వారిని పట్టుకోలేకపోవటం విడ్డూరంగా ఉంది" అని వ్యాఖ్యా నించారు.రాష్ట్ర వ్యాప్తంగా 2.60 లక్షల మంది వాలంటీర్లను నియమించారు కదా? వారు కూడా సమాచారం ఇవ్వలేకపోతున్నారా? అని ప్రశ్నించారు. "లోపంఎక్కడ ఉంది? మీలోనా? మీ నీడలో ఉన్న వ్యవస్థలోనా? ప్రతిపక్షాల్ని ఒకే గాటన కట్టి దుష్ప్రచారం చేస్తున్నాయని మీరు చెప్పటం చూస్తే.. ఆడలేక మద్దెల ఓడు' అన్నట్లుగా ఉందన్నారు. రెండేళ్లుగా సహనంగా ఉన్న పీఠాధిపతులు సైతం రోడ్ల మీదకు రావాల్సిన పరిస్థితిని ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. మాటలు కట్టి పెట్టి ఇకనైనా దోషుల్ని పట్టుకొని ప్రజల ముందు నిలబెట్టే పనిలో ఉంటే మంచిదన్నారు. పవన్ తాజా వ్యాఖ్యలపై ఏపీ అధికారపక్షనేతలు ఏ రీతిలో స్పందిస్తారో చూడాలి.

## దాడులపై ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు

**విశాఖపట్నం, జనవరి 6 (ప్రజాపాలన) :** రామతీర్థం ఆలయ పరిశీలనకు భాజపాకు అనుమతి ఇవ్వాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు డిమాండ్ చేశారు. మంగళ వారం చేపట్టిన రామతీర్థం ధర్మయాత్రను పోలీ సులు అడ్డుకోవడంపై విశాఖలో భాజపా, జనసేన నిరసన చేపట్టాయి. ఇం దులో పాల్గొన్న సోము వీర్రాజు మాట్లాడుతూ..' రాష్ట్రంలో ఆల యాలపై జరు గుతున్న దాడులు, విగ్రహాల ధ్వం సంపై వైకాపా ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. రాష్ట్రంలో ఉన్న మెజార్టీ ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారు. రామతీర్థం వెళ్లడానికి భాజపాను అను మతించాలనేది మా ప్రధాన డిమాండ్. ఏపీలో జరుగుతున్న దాడులకు నిరసన గా భాజపా ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తుంది' అని సోము వీర్రాజు అన్నారు.





# మాపై అక్రమ కేసులు పెట్టారు

- ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు వద్ద గగ్గోలు
- సాగు భూములు లాక్కునేందుకు యత్నిస్తున్నారని ఆవేదన
- కొందరు అధికారుల ఇబ్బంది పెడుతున్నారని..వేడుకోలు
- కేసుల నుండి రక్షించాలని ఎంపీ కి విన్నపం
- రోడ్డుపై బైటాయించిన రైతులు
- రైతులకు అన్యాయం జరగదు. అండగా ఉంటామని ఎంపీ లావు భరోసా

**చిలకలూరిపేట. ప్రజాపాలన :** ప్రభుత్వం వారు అందించిన భూ ములను లాక్కునేందుకు కొందరు యత్నిస్తూ..సాగు చేసుకుంటూ ప్రశాంతంగా జీవిస్తున్న మాపై అక్రమ కేసులు బనాయించారని చిలకలూరిపేట రూరల్ పరిధిలోని కొన్ని గ్రామాల పేద రైతులు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు వద్ద గగ్గోలు పెట్టారు. అక్రమ కేసుల నుండి తమల్ని రక్షించాలని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు కు రైతులు వారి ఆవేదనను వ్యక్తం చేశారు. చిల కలూరిపేట మండల పరిధిలోని.. బొప్పుడి, మురికిపుడి, రాజాపేట, యడవల్లి గ్రామాల రైతులు బుధ వారం చిలకలూరిపేట పట్టణంలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి వచ్చిన ఎంపీకి రైతులు వారి బాధల్ని వివరించారు. వైసీపీ జెండాలు చేత పట్టి సుమారు 30 మంది రైతులు.. చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ చింతా సాంబయ్య ఆధ్వర్యంలో మునిసిపల్ రోడ్డులో బైటాయించారు. ప్రభుత్వం వారు 2007,2008 కాలంలో సాగు చేసు కునేందుకు 131.18 ఎకరాల్లో 87 మందికి భూమి పట్టాలను అందించారని తెలిపారు. వీటికి సంబంధించిన అన్ని పత్రాలు, హై కోర్టు నుండి ఆధారాలు ఉన్నప్పటికీ కొందరు అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని విన్నవించారు. ప్రభుత్వ రికార్డ్స్ లో పక్కాగా నమో దు అవ్వకపోవటంతో .. ఆక్రమిం చుకునేందుకు కొందరు ప్రయత్ని స్తున్నారని, భూములకు రక్షణ కల్పించాలని రెండు రోజుల క్రితం రైతులు ఎంపీని గుంటూరు లో కలిశారు. పక్కాగా అధారాలు న్నప్ప టికీ, ఇవి మా భూములు కావం టూ..అధికారులు మాపై ఉద్దేశ పూర్వకంగానే కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. మా భూములకు సంబంధించిన పత్రా లు పరిశీలించి, పేదలమైన మాకు అధికారులు న్యాయం చేకపో గా..కేసులు బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇబ్బందు లకు గురి చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని విన్నవిం చారు. ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ.. భూములకు ఎటువంటి ఇబ్బంది కలగదని తెలిపారు. పై అధికారుల తో మాట్లాడి రైతులపై కేసులు తొలగించేలా చేస్తానని తెలిపారు. రైతులకు అన్యాయం జరగదని, మీ భూములు కోల్పోకుండా అండగా ఉంటానని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు భరోసా ఇచ్చారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం చంద్రబాబుకు ఇష్టం లేదా




**చంద్రబాబు ఎన్ని జిమ్మిక్కులు చేసిన రాష్ట్రంలో అభివృద్ధి ఆగదు**

**కారంపూడి పట్టాల పంపిణి కార్యక్రమంలో చంద్రబాబుపై ధ్వజమెత్తిన మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ పిన్నెల్లి.రామకృష్ణరెడ్డి**

**కారంపూడి, ప్రజాపాలన :** పేదలం దరికీ ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్ర మం ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడుకు ఇష్టం లేనట్లుగానే ఉ ందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం మండలంలోని చింతపల్లి, పేటసన్న గండ్ల, కారంపూడి లో జరిగింది. కారంపూడి లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్ల స్థలాల పంపిణీ కి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్రెడ్డి కృషి చేస్తుంటే అడ్డుకునే ప్రయత్నం చేసి కోర్టుకు వెళ్ళిన ఎట్టకేలకు రాష్ట్రంలో 30 లక్షల మందికి ఇళ్ల స్థలాల పంపిణీ కార్య క్రమం చేపట్టడం జరిగిందని ఆయ న అన్నారు. తన మామ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావుని వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి పదవిని దక్కించుకు న్నడని ఆయన అన్నారు. తన కొడుకుని, తన పార్టీ కార్యకర్తల కోసమే అతను పని చేస్తున్నాడని ఆయన విమర్శించారు. 2014బి19 వరకు మధ్య కాలంలో ముఖ్యమం త్రిగా పనిచేసి ఏపీ అభివృద్ధి చేయలేదని, అభివృద్ధి చేస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి పై బురదజల్లే మాటలు మాట్లాడుతున్నా డని ఆయన అన్నారు. నియోజక వర్గంలో 20 వేల మంది లబ్ధిదారు లకు ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్ర మం చేపట్టడం జరిగిందని తెలిపా రు. కారంపూడిలో 25 ఎకరాల భూమిలో 840 మంది లబ్ధిదారుల కు ఇళ్ల స్థలాల పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో లక్షా 30వేల మంది సచివాలయ సిబ్బందితో పరిపాలన కొనసాగుతోందని, రెండు లక్షల 30 వేల మంది వాలంటీర్లతో ప్రజ ల వద్దకు సంక్షేమ పథకాలు అంది స్తున్న ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం ఓ పండగల జరుగుతుందని ఆయన అన్నారు. డిసెంబర్ 25 నుండి ప్రారంభమైన ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం పండుగల జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ భూములలోనే పేదలకు భూములను పంపిణీ చేస్తున్నామని ఎక్కడా కూడా భూమి కొనుగోలు చేయలేదని ఆయన అన్నారు. జిల్లాలో నాలుగు వేల ఆరు వందల ఎకరాలు భూమిని, రెండు వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసి లే అవుట్ల ద్వారా పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీకి కృషి చేశామని ఆయన అన్నారు.జిల్లాలో 1400 లేఅవుట్ల ద్వారా పేదలకు ఇళ్లస్థలాలు కేటాయించడం జరిగిందని ఇళ్ళు కట్టుకోలేని ప్రతి ఒక్కరికి కూడా ఇళ్ళు కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుం దని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మానికి ఎంపీడీవో బాలు నాయక్ అధ్యక్షత వహించారు. తొలుత లే అవుట్లో భూమి పూజ చేసి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. లబ్ధిదారులకు పట్టా లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పార్థసా రథి, తాసిల్దార్ ప్రసాదరావు, పంచా యతీ ఈఓ కాశీవిశ్వనాథం, ఆర్ ఐ కీర్తి స్రవంతి, వైఎస్సార్సీపీ మం డల కన్వీనర్ కొంగర సుబ్రమణ్యం, అక్బర్, చిలుకూరి చంద్రశేఖరెడ్డి, ఎర్ర గురువా రెడ్డి, బొమ్మిన అల్ల య్య, కొమ్ము చంద్రశేఖర్, కొమెరా పిచ్చయ్య, చల్ల ప్రసాద్,చితిరాల కోటేశ్వరరావు, కరాలపాటి సుబ్బా రావు, తదితరులు పాల్గొన్నారు.

# అక్కా చెల్లెమ్మల నాటి కన్నీటి ధారలే నేడు ఆనందభాష్పాలుగా

**జగనన్న పాలన దేశానికే ఆదర్శం**

**పేదలకు నిజమైన పండుగ రోజు**

**గృహ ప్రవేశాల వరకు ప్రభుత్వానిదే బాధ్యత**

**ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు**




**వీరులపాడుజనవరి6 ప్రజాపాలన:** గత ప్రభుత్వ పా లనలో అన్ని అర్హత లు ఉండి ఇళ్లు పట్టాలు పొంద లే ని అక్కా చెల్లెమ్మలకు నేడు జగనన్న ఇస్తున్న ఇళ్ల ప ట్టాలు పొందుతున్న మహిళల్లో ఆనందభాష్పాలుగా ఉ ప్పొంగుతాయని, జగనన్న పాలన దేశానికే ఆదర్శ మని పేదల సొం తింటి కలను సాకారం చేసే మ హెూన్నత పథకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతటా అమలు చేయడం ద్వారా యావత్తు దేశానికే ఆదర్శం గా నిలి చారని నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగ న్మోహన రావు కొనియాడారు. ముందుగా గ్రామాల లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్ర హానికి డాక్టర్ వైయస్ రాజశే ఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనముగా నివాళులు అర్పిం చారు అనంతరం నరసింహారావు పాలెం అం జగన్నాథపురం పొన్న వరం , జుజ్జురు గ్రా మాలకు చెం దిన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పం పిణీ చేశారు. జుజ్జురు గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్ర భుత్వం భారీ ఎత్తున 30 లక్షలకు పైగా చేపట్టిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం దేశ చరిత్రలోనే నిలిచిపో తుందని అన్నారు. ఇళ్ల పట్టాలు ఇచ్చిన వారికి నాణ్య మైన ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే లక్ష్యంతో ముఖ్యమం త్రి జగన్మోహన్ రెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకు సా గుతున్నారని అన్నారు. ఈ లక్ష్యానికి ఎటువంటి ఇ బ్బందులు ఉండకుండా కావాల్సిన భూములను ప్ర భుత్వం ముందుగానే కొనుగోలు చేసి పేదలకు అం దించటం జరుగుతుందన్నారు. కుల, మత, రా జకీ యాలకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబాన్ని పి లిచి మరీ ఇంటి స్థలాల పట్టాలు అందించటం అక్కా చెల్లెమ్మల ఆనందానికి హద్దులులేకుండా పోయింద న్నారు. ఎన్నో ఏళ్లుగా పేదలు ఎదురుచూస్తున్న సొం తింటి కల సాకారంఅవుతుండటంతో అర్హులైన ప్రతి కుటుంబం ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతు న్నారని ఎమ్మెల్యే అన్నారు. గతంలో అధికారులు ప్ర జాప్రతినిధులు చుట్టూ ఇళ్ల కోసం కాళ్లరిగేలా తిరి గినా ఫలితం లేకుండా పోయిందని ప్రస్తుతం వైఎస్సా ర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇంటి పట్టాలు ఇవ్వడం సం తోషించదగ్గ విషయమన్నారు. అర్హులైన ప్రతి కుటుం బానికి ఇంటి స్థలం ఇవ్వాల్సిన బాధ్యత అధికారులు ప్రజాప్రతినిధులపై ఉందని అర్హులై ఉండి ఎవరికైనా ఇంటిస్థలం రాకపోతే వెంటనే వీ గ్రామసచివాల యం లో దరఖాస్తు చేసుకుంటే 90 రోజుల్లో వారికి ఇంటి స్థలం మంజూరు అవుతుందన్నారు. ఈ కార్యక్ర మం లో హలో మండల అధికారులు, నాయకులు కార్యక ర్తలు పాల్గొన్నారు

# ఆస్తిపన్ను పెంపు ప్రక్రియ నిలుపుదల చేయాలి

**పురపాలక కమిషనర్‌కి వినతి పత్రం ఇస్తున్న నాయకులు**




**నందిగామ, జనవరి 6 ప్రజాపాలన :** ఆస్తిపన్ను పెంపు ప్రక్రియ నిలుపుదల చేయాలని చనుమోలు సైదులు కటారపు గోపాల్ మాట్లాడుతూమున్సిపల్ చట్ట స వరణలు రద్దు తదితరములు.కరోనా , ఆర్థిక మాం ద్యం వలన పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో వున్నా రు. గ్రామాలకు వలస వెళ్ళిన వారందరూ పూర్తిగా తి రిగి రాలేదు. వ్యాపారాలు కోలుకోలేదు. అనేక ఇళ్ళు ఖాళీగానే ఉన్నాయి. అద్దెలు కూడా చెల్లించలేకపోతు న్నారు. ఈ స్థితిలో పక్కనున్న తెలంగాణా రాష్ట్రంలో 50 శాతం ఇంటి పన్నులో రాయితీ ఇచ్చారు. కానీ, మన రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆస్తి పన్నులు ఆస్తి విలువ ఆధారంగా నిర్ణయించే ప్రమాద కర కొత్త విధానానికి చట్టరూపం ఇచ్చారు.మంచినీరు, డ్రైనేజీ, పారిశుద్య నిర్వహణకు అయ్యే ఖర్చు మొ త్తం ప్రజల నుండే రాబట్టే విధంగా చట్టసవరణలు చే శారు. అందుకనుగుణంగా 196, 197,198 జి.వోలు కూడా విడుదల చేశారు. దీనివలన పట్టణ ప్రజల పైన తీవ్రభారాలు పడతాయి.ఇంటి యజమానులే కాకుం డా, అద్దెదారులపైనా ఈ ప్రభావం పడుతుంది. ప్రతి సంవత్సరం భూముల విలువల ఆధారంగా ఆస్తిప న్ను , ధరల పెరుగుదలకు అనుగుణంగా యూజర్ ఛార్జీలు పెరుగుతాయి. శాశ్వతంగా పన్నుల ఊబి లో కి ప్రజలను దించుతున్నారు. వీటిపై అభ్యంతరాలు ప్రజలు తెలుపుతున్నప్పటికీ ప్రభుత్వం మొండిగా మున్సిపాలిటీల వారీగా నోటిఫికేషన్లను విడుదల చేస్తోంది. ఎన్నికైన కౌన్సిళ్లు లేని ఈ సమయంలో అధి కారులే తీర్మానాలు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం. విధానాలను ప్రభుత్వమే రూపొందించి మొక్కుబ డి గా అభ్యంతరాలు కోరడం ఆక్షేపణీయం .పాత పద్ధతి లోనే అద్దె ప్రాతిపదికపై ఆస్తిపన్ను విధించాలి. యూ జర్ ఛార్జీలు రద్దు చేయాలి. తక్షణమే పన్నుల పెంపు ప్రక్రియ నిలుపుదల చేయాలని కోరుతున్నాము. ము న్సిపల్ చట్ట సవరణలు 2020 రద్దు చేయాలి.ఈ కా ర్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సయ్యద్ ఖా సిం, గోపీనాయక్, రవి, దామోదర్, లాజర్, స్వామి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గొడవర్రులో ఇళ్ల పట్టాల పంపిణీ



**చేబ్రోలు, ప్రజాపాలన :** మండల పరిధిలోని గొడవర్రు గ్రామంలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో చెప్పిన మాట ప్రకారం నవరత్నాల్లో ని భాగంగా నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చే కార్యక్రమం భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేదని ఆ ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వల్ల మన రాష్ట్రానికి చెందుతుంది అని గర్వంగా చెబుతున్నానని, జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పని చేయడానికి తనకెంతో సంతోషంగా ఉందని, తమ ప్రభుత్వం ఇంకో 30 సంవత్సరాలు అధికారంలో ఉంటుందని, పేద ప్రజలకు ఇంకా ఎన్నో సేవలు చేస్తామని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి మాట తూచా తప్పకుండా చేస్తున్నామని అవన్నీ ఇప్పటికే మూడు వంతులు పూర్తి చేశామని ఆయన అన్నారు అనంతరం 92 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కుర్ర పాములు (నారాకోడూరు మాజీ సర్పంచ్) స్థానిక వైసిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# హాస్టల్స్ ప్రారంభించిన వీసీకి ధన్యవాదాలు

**ఇది విద్యార్థులు సాధించిన విజయం : ఎస్ఎఫ్ఐ నాయకుల ప్రకటన**

**గోనెగండ్ల, ప్రజాపాలన న్యూస్ :** రాయలసీమ యూనివర్సిటీ క్యాంపస్ హాస్టల్స్ ను ప్రారంభించాలని గత కొన్నిరోజులుగా వివిధ రూపాల్లో కార్యక్రమాలు చేశామని,5రోజుల కిందట పరీక్షల షెడ్యూల్ విడుదల అయిందని,పరీక్షా సమయంలోనైనా హాస్టల్స్ ప్రారంభించాలని వీసీ,రిజిస్ట్రార్ లను కోరామని స్పందించిన వీసీ గారు హాస్టల్స్ ప్రారంభించడానికి ఆదేశాలు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని,ఈసందర్భంగా వీసీకి ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ కమిటీ తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామని యూనివర్సిటీ కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. ఇది విద్యార్థులు పాక్షికంగా సాధించిన విజయంగా తెలిపారు.భోజన వసతి కూడా కల్పించాలని వీసీ గారిని కోరారు.ఇదే స్ఫూర్తితో యూనివర్సిటీ అభివృద్ధికి ఇంకా పోరాడతామని తెలిపారు.హాస్టల్స్ ప్రారంభంకై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేసిన కార్యక్రమాలు. జిల్లా కార్యదర్శితో పాల్గొనిపత్రికా ప్రకటన. వీసీకి విద్యార్థులతో 450మెసేజ్ కార్యక్రమం. జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్‌ని కలిసి వినతి. ఎంపీ డా.సంజీవ్ కుమార్‌కి వినతిపత్రం. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డికి వినతి, కోడుమూరు ఎమ్మెల్యే డా.సుధాకర్‌కి వినతి, యూనివర్సిటీ వీసీ ప్రొ. ఆనందరావుకి వినతి. యూనివర్సిటీ పరిపాలనా భవనం ముట్టడి,రిజిస్ట్రార్ ఛాంబర్ ముట్టడి(జిల్లా కమిటీ మద్దతు) పరీక్షా సమయంలో ఏడీ భవనం ధర్నా యూనివర్సిటీ కార్యదర్శి అరెస్ట్. పై కార్యక్రమాలు అనంతరం05-01-2021 న హాస్టల్స్ ను ప్రారంభించాలని నిర్ణయించారు.ఈసందర్భంగా మాకు సహకరించిన విద్యార్థులకు, అధికారులకు,ప్రజాప్రతినిధులకు,విలేఖరులకు, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీకి, అందరికి ఎస్ఎఫ్ఐ రాయలసీమ యూనివర్సిటీ కమిటీ తరఫున విప్లవ వందనాలు తెలియజేశారు.

# ఉద్యమ నాయుడుగా మంచి పేరు



**గోనెగండ్ల, ప్రజాపాలన న్యూస్ :** మండలకేంద్రమైన గోనెగండ్లలో ఉంటున్న గానుగా బాషా మంచితనానికి మరోపేరు పట్టుదలకు చిరునామా చిన్నతనం నుండే కష్టాలుపడిన బాషా,నేను కష్టాలు పడినవి మిగతావారు పడకూడదని తోటివారికి సహాయం చేస్తూ జీవనం సాగిస్తాడు చిన్నప్పటి నుంచే ఉద్యమ నాయకుడిగా ఎదిగాడు సమైక్యాంధ్ర కోసం ఎన్నోసార్లు ముందుఉండీ ఉద్యమం నడిపారు అలాగే ప్రజలు రాజకీయాల్లోకి రావలెనే కోరిక మేరకు తనకు నచ్చిన సిద్ధాంతాలు అన్నికూడా తన అభిమాన నటుడు అయిన పవన్ కల్యాణ్ స్థాపించిన జనసేన నుండి ప్రభుత్వన్నీ ప్రశ్నించడం మొదపెట్టాడు ప్రభుత్వం చేసే తప్పులను నిలదీస్తుండటంతో ప్రజాలుకుడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఏ పదవి ఆశించకుండా ప్రజల పక్షం ఉండడం అభినందించవలసిన విషయం అని అంటున్నారు.

# ఆస్తి పన్నులు తగ్గించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా






**పొన్నూరు, ప్రజాపాలన :** పట్టణం లో పెరగ నున్న ఇంటి పన్నుల పెంపు నిర్ణయాన్ని విరమించు కోవాలిని సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నన్నపనేని మాట్లాడు తూ మున్సిపల్ పట్టణాల్లో నేడు తీసుకువచ్చిన ఉత్తర్వులు వల్ల పెద్ద ఎత్తున పన్నులు పడుతాయన్నారు. పెద్ద ఎత్తున పట్టణ ప్రజలపై భారాలు మోపడం కోసం పన్నులు పెంపుదల ఉత్తర్వులును రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని చెప్పారు . కరోనా నుండి ప్రజలు కొలుకోలేదు దాదాపు 6 నెలలు పాటు ఉపాది లేక అప్పులు చేసి కుటంబాలని గడుపుకొచ్చారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం బియ్యం ఉచితంగా పంపిణీ చేసి ఎప్పుడు లేని విధంగా పన్నులు పెంపు చేయటమే అంటే సిగ్గుచేటన్నారు . సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకునే వారు ధరలు పెంచడవేన సంక్షేమం అంటే అని విమర్శించారు. కోవిడ్ వల్ల ఇబ్బందులు ఉన్న పట్టణ ప్రజలు పన్నులు రద్దు చేయాలిసింది , పోయి పన్నులు పెంచటం అంటే ఈ రాష్ట్ర ప్రభుత్వనికి ప్రజలు మీద ఉన్న కపట ప్రేమ అర్థం అవుతుందన్నారు. గతంలో అద్దె విలువను బట్టి ఇంటిపన్ను ఉండేది కానీ ఇప్పుడు ఆస్తి విలువను బట్టి పన్ను పెంపు కొత్త ఉత్తర్వులు దీని వల్ల గతంలో పన్ను మీద పెద్ద ఎత్తున పన్ను పెరుగుతుంది. గృహాలు పై 0.1నుంచి0.5 వరకు,వ్యాపార సంస్థలు పై 0.2%నుంచి 2% వరకు,ప్లాన్ లేని వాటికి 25%నుంచి 100% వరకు పెంపు అంటూ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు వెంటనే రద్దు చేయాలని అన్నారు. స్థానిక కౌన్సిల్ నిర్ణయాలుగా ఉండాలి కానీ ఇప్పుడు స్పెషల్ ఆఫీసర్లను పెట్టుకొని రాష్ట్ర ప్రభు త్వం ప్రజలు పై సంస్కరణలో బాగంగా ఎటువంటి చర్చలు లేకుం డా కింద స్థాయిలో పన్నులు పెంచబోతునట్లు బహిరంగంగా నోటిఫికేషన్ విడుదల చేస్తు భారాలు వేయబోతున్నారు. ఉచితంగా అందించాల్సిన సేవలకు కూడా పన్నులు అదనంగా చేర్చారు అని అన్నారు. ఈ భారాలు పై ప్రజాలందరిని కలుపుకుని పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ పొన్నూరు నిమ్మకూరి రమేష్ ,రాజేంద్ర ,బోనిగల ప్రభుదాస్ , జై భీం యాక్సిస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు బండారు లక్ష్మీ కీర్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అనంతరం కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు కు వినతి పత్రం అందించారు.

# కోన రఘుపతి చేతుల మీదుగా డైరీ ఆవిష్కరణ



**బాపట్ల, ప్రజాపాలన :** ప్రియతమా నాయకుడు, నిస్వార్థపరుడు చెప్పిన మాట చేసేవాడు ఇచ్చిన మాట తప్పని వాడు, బాపట్ల అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమిస్తూ ప్రతి ఒక్కర్ని తనతోపాటు నడిపిస్తూ లోటుపాట్లను సరి చేసుకుంటూ ప్రతి ఒక్కరి మనసు దోచుకుంటు న్నా నాయకుడు, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప సభాపతి.కోన రఘుపతి చేతులమీదగా మాస్టర్ కీ టీవీ ఛానల్ డైరీ (అంబేద్కర్ టీవీ డైరీ "పుస్తకం లేఖ చదువు ఆగకూడదు") ఆవిష్కరించడం జరిగినది. పై కార్యక్రమంలో బాపట్ల అంబేద్కర్ టీవీ ఫుల్ టైం డైరెక్టర్ గురుజాల శ్రీనివాస్ , బాపట్ల స్నేహ క్లబ్ ప్రెసిడెంట్ కె.సుందరదాసు, బా పట్ల స్నేహ క్లబ్ గవర్నర్ కాగిత వర ప్రసాద్, బాపట్ల స్నేహా క్లబ్ ట్రెజరీ కటికల మోషే, పాల్గొన్నారు.

# ప్రతి పేదవాని గుండెల్లో సుస్థిర స్థానం : కోన రఘుపతి



**బాపట్ల, ప్రజాపాలన :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇళ్లు లేని పేదలందరికి జగనన్న ఇళ్ళ పట్టాలు పంపిణి బాపట్ల మండలం నందిరాజు తోటలోగ్రామంలో జరిగింది.

ఈ కార్యక్రమంలో ఉప సభాపతి కోన రఘుపతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పటం కాదు, చెప్పిన దాన్ని తుచా తప్పకుండా చేసి చూపిస్తున్న ప్రభుత్వం మాది అని అన్నారు , మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ఏదైతే చెప్పాడో అది నూటికి నూరు పళ్లు చేసి చూపిస్తున్న ప్రభుత్వం, ఇది ఒక నిరంతర ప్రక్రియ మీలో ఇంకెవరికైనా ఇల్లు రాకపోతే రాలేదని బాధపడవద్దు రాని వారు మరలా సచివాలయానికి వెళ్లి అధికారులను కలిసి వారికి కావలసిన సరైన ధ్రువపత్రాలను ఇవ్వండి మీకు అర్హత ఉంటే తప్పనిసరిగా ఇల్లు మంజూరు అవుతుంది అని అన్నారు, అందరూ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల తాసిల్దారు శ్రీనివాసరావు, ఎం పి డి ఓ రాధా కృష్ణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ కృష్ణమూర్త, వైసీపీ నాయకులు కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రాచూరి మల్లయ్యకు టీడీపీ నేతల నివాళి



**బాపట్ల, ప్రజాపాలన :** పిట్టలవానిపాలెం మండలం సంగు పాలెం కోడూరు గ్రామ పంచాయతీ తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త రాచూరి మల్లయ్య పెద్దకర్మ లో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వేగేశన నరేంద్ర వర్మ,పిట్టలవానిపాలెం మండల పార్టీ అధ్యక్షులు కనుమూరి సాంబ రాజు, మాజీ సర్పంచ్ లోకయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రసాద్,అశోక్, వెంకట రెడ్డి, తదితర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# బిల్లులు చెల్లించాలని యడ్లపాడు ఎమ్డీవోకు వినతి



**చిలకలూరిపేట, జనవరి 6 (ప్రజాపాలన) :** గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించమని, యడ్లపాడు మండల ఎం.డి.ఓ కు తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముద్దన నాగేశ్వరావు , నీటి సంఘం అధ్యక్షులు పోపూరి రాఘవయ్య, మాజీ జెడ్పిటిసి కామినేని సాయిబాబా , మాజీ సర్పంచులు తెలుగుదేశం పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు.




# హిందూ దేవాలయాల పై దాడులను అరికట్టాలి

## సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు



**సత్తెనపల్లి, ప్రజాపాలన :** 20 నెలలో 120 పైగా దేవాలయాలపై దాడులు జరిగితే ఇప్పటికీ ఎంత మందిని అరెస్ట్ చేశారు. మొట్టమొదట జరిగినప్పుడే చర్యలు తీసుకొని ఉంటే నేడు ఇక్కడ వరుకు వచ్చేది కాదు.. భక్తుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా పలు ఆలయాలపై జరిగిన దాడులను అరికట్టడంలో విఫలమైన మంత్రి వెల్లంపల్లి భక్త సమాజానికి బేషరతు గా క్షమాపణలు చెప్పి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో ఆలయాలపై ఇంత దాడి జరుగుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎందుకు స్పందించరు!?

**హిందూ ఆలయాలపై దుండగుల దాడులు...**

విజయనగరం రామతీర్థంలో శ్రీ రాముడి విగ్రహం ,కృష్ణా జిల్లా విజయవాడలో సీతమ్మ విగ్రహం. ఉయ్యూరులో నవగ్రహ ఆలయం లో విగ్రహాలు. మరియు ప్రకాశం జిల్లాలో లక్ష్మీనరసింహస్వామి విగ్రహం ధ్వంసం. వీటన్నిటికీ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ డాక్టర్ కోడెల శివప్రసాద్ గారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఇంకా ముఖ్యమంత్రి వైయన్ జగన్ మోహన్ రెడ్డి వీటన్నిటికీ సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు...ఈ సమావేశం అంలో సత్తెనపల్లి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సయ్యద్ పెద కరిముల్లా పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, ఏరియా హాస్పిటల్ కమిటీ మాజీ చైర్మన్ కంబాల వెంకటేశ్వర రావు , పోతుగంటి నరసింహారావు,గుర్రం వెంకటేశ్వర రావు , పసుపులేటి లింగేశ్వరరావు పున్నయ్య నాయక్, రాంబోబు డే, సైదా ,బండారు నాగరాజు ,ముస్తఫా, షేక్ రసూల్ ,మేరా హుస్సేన్ ,తదితరులు పాల్గొన్నారు.

# అనుపాలెంలో వైఎస్ఆర్ ముగ్గుల పోటీలు ప్రారంభం



**రాజుపాలెం, ప్రజా పాలన :** 34 మంది పాల్గొన్నారు వీరందరికీ గ్రామ మాజీ సర్పంచ్ బండి కోట నాగిరెడ్డి ప్రతి ఒక్కరు లక్ష్మీ చీరలు బహూకరించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ గీత ఆ శాంతి గారు మండల కన్వీనర్ శ్రీనివాస రావు గారు వైఎస్సార్ పార్టీ నాయకులు చాలా బ్రహ్మయ్య స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ శీను భాష అంకమ్మరావు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు .

ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 7 జనవరి 2021

# ప్రమాదంలో ప్రాచీన తెలుగు కేంద్రం

ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం లక్ష్యాలను విశ్వవిద్యాలయం ద్వారా సాధించడం కష్టతరం. కాబట్టి ఈ కేంద్రాన్ని త్వరలో ఏర్పాటు కానున్న భారతీయ భాషల విశ్వవిద్యాలయంలో కలపకుండా స్వయంప్రతిపత్తితో విడిగానే కొనసాగించాలని తెలుగు భాషాభిమానులు, సాహిత్యకారులు కోరుతున్నారు. ఇప్పటికే కేంద్రప్రభుత్వం నిర్ణయంపై కన్నడిగులు పోరాటానికి సిద్ధమయ్యారు. తెలుగువారు కూడా తమ అస్తిత్వాన్ని కాపాడుకోవటానికి పూనుకోవాలి.

మూడువేల సంవత్సరాల చరిత్ర ఉన్న తెలుగు భాషకి 2008లో ప్రాచీన హోదా వచ్చింది. ఫలితంగా తెలుగు ప్రాచీనత గురించి, విశిష్టత గురించి లోతుగా పరిశోధనలు జరిపే అవకాశం లభించింది. చాలాకాలంపాటు మన ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం మైసూరులోని భారతీయ భాషల కేంద్రీయ సంస్థ అధీనంలోనే ఉన్నది. చివరికి ఉపరాష్ట్రపతి వెం కయ్య నాయుడు చొరవతో ఈ కేంద్రం మైసూరు నుంచి ఆంధ్ర ప్రదేశ్‌లోని నెల్లూరుకు తరలించారు. అయితే దానికి స్వతంత్ర ప్రతిపత్తి మాత్రం లేదు.

తెలుగు కేంద్రానికి సంచాలకుల నియామకం జరిగిన తర్వాత పరిశోధనలు చురుగ్గా సాగుతున్నాయి. రెండు పుస్తకాలు ప్రచురితమయ్యాయి. ఆరేడు పుస్తకాలు, పరిశోధకుల యోజనా నివేదికలు అచ్చుకు సిద్ధంగా ఉన్నాయి. 'తెలుగు సిరి' అనే పరిశోధన పత్రిక ప్రారంభ సంచిక వెలుగు చూసింది. హైదరాబాదులో, తిరుపతిలో, మైసూరులో, నెల్లూరులో జరిపిన సదస్సులలో వందలమంది అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు పాల్గొని తర్ఫీదు పొందారు.

ఇవన్నీ ఇలా ఉండగా మైసూరులోని భారతీయ భాషా సంస్థను (సి.ఐ.ఐ.ఎల్) భారతీయ భాషల విశ్వవిద్యాలయంగా మార్చాలని భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నది.

ఆ విశ్వవిద్యాలయానికి సంబంధించిన విధివిధానాలను, మార్గద ర్శకాలను రూపొందించడానికి పదకొం డుమంది సభ్యులతో ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీలో ఉభయ రాష్ట్రాల్లోని ఒక్క తెలుగు వారు కూడా లేకపోవడం విచారించాల్సిన విషయం.

ప్రాచీన భాషల కేంద్రాలను ఈ భారతీయ భాషల విశ్వవిద్యాలయంలో భాగంగా కలిపే విషయమై తగిన సూచనలను ఇవ్వాల్సిందిగా భారత ప్రభుత్వం ఈ కమిటీని కోరింది. వెంటనే తమిళ సోదరులు తమిళ కేంద్రాన్ని భారతీయ భాషల విశ్వవిద్యాలయంలో కలపడాన్ని వ్యతిరేకిస్తూ కేంద్రప్రభుత్వానికి తమ వ్యతిరేకతను తెలియజేయడమే కాకుండా పత్రికల ద్వారా కూడా ప్రకటించారు. నిజానికి తమిళ కేంద్రాన్ని వదలి తెలుగు లాంటి ఇతర భాషలని మాత్రమే చేర్చే ప్రసక్తి ఉన్నప్పటికీ తమిళులు పోరాటానికి సిద్ధమయ్యారు. అయినా తెలుగువారు స్పందించకపోవటం ఎంతో తలవంపులు తెచ్చే విషయం.

నెల్లూరులోని ప్రాచీన తెలుగు కేంద్రాన్ని విశ్వవిద్యాలయంలో కలపడం వల్ల ఆ కేంద్రం స్వయం ప్రతిపత్తి కోల్పోవడమే కాకుండా, దాని అభివృద్ధి కుంటుపడుతుంది. దీనికి కేటాయించవలసిన ఆదాయవ్యయాలు కూడా విశ్వవిద్యాలయ పరిధిలోకి వెళ్ళిపోతాయి. ఇప్పటికే ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాల్లో తెలుగుశాఖలు చాలా పని చేస్తున్నాయి. వీటన్నింటిలోను బోధన ప్రధానంగాను, పరిశోధన పరిమితంగాను ఉంది. అవి కూడా ఎం.ఫిల్., పిహెచ్.డి. డిగ్రీల కోసం ఆయా విద్యార్థులు చేసే పరిశోధనలు మాత్రమే. వాటి ప్రచురణ అంతంత మాత్రం.

ఈ నేపథ్యంలో ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రాన్ని భారతీయ భాషల విశ్వవిద్యాలయంలో కలపడంవల్ల తీవ్రమైన నష్టం కలుగుతుంది. రెండేళ్ళ క్రితమే ఏర్పడిన ఈ కేంద్రంలో ఏడు బాహ్య ప్రాజెక్టులు పూర్తి అయినాయి. అందులో ఒకటి ముద్రితమైంది. మిగిలిన ఆరు ముద్రణ చేపట్టవలసిఉంది. అంతర్గత ప్రాజెక్టులు ఏడు పూర్తి అయినాయి. వాటిని కూడా త్వరలో ముద్రిస్తారు. మరో నాలుగు బాహ్య ప్రాజెక్టులు పరిశీలనలో ఉన్నాయి.

ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం తన లక్ష్యాలకు అనుగుణంగా శాసనాలు చదవడం, తాళపత్రాలు పరిష్కరించడం, తెలుగు సాహిత్య అధ్యయనం గురించి కార్యశాలలను, శిక్షణ తరగతులను నిర్వహించడం చేస్తోంది. పురావస్తు సంగ్రహాలయాన్ని ఏర్పాటు చెయ్యడానికి వస్తు సామగ్రిని సమకూర్చుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. విశ్వవిద్యాలయాల్లో చేపట్టనటువంటి పలు కార్యక్రమాలు- ఉదాహరణకి- కనుమరుగైపోతున్న కళాకారులను, సాహిత్యకారులను, జానపద గిరిజన కళాకారులను, ఆ కళారూపాలను, చరిత్ర సంస్కృతులను డాక్యుమెంటేషన్, డిజిటలైజేషన్ చేయించి రాబోయే తరాల వారికి అందించడంబీ గ్రామీణ చేతివృ త్తుల భాష, వస్తు సామగ్రిని సేకరించి భద్రపరచడం.. ఇలాంటివాటికి ప్రాచీన తెలుగు కేంద్రంలో అవకాశాలు పుష్క లంగా ఉన్నాయి.

ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం లక్ష్యాలను విశ్వవిద్యాలయం ద్వారా సాధించడం కష్టతరం. కాబట్టి ఈ కేంద్రాన్ని విశ్వవిద్యాలయంలో కలపకుండా స్వయంప్రతిపత్తితో విడిగానే కొనసాగించాలని తెలుగు భాషాభిమానులు, సాహిత్యకారులు కోరుతున్నారు.

ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ నిర్ణ యంపై కన్నడిగులు పోరాటానికి సిద్ధమయ్యారు. ఇది తెలుగువారి ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం. తెలుగువారు కూడా తమ అస్తిత్వాన్ని కాపాడుకోవటానికి పూనుకోవాలి.

# రక్తదానం అంటే ప్రాణదానమే!

" జనవరినెల జాతీయ రక్తదాన మాసం". మీరిచ్చే రక్తం- మూడు ప్రాణాలు నిలిపే సంజీవని. అలాగే రక్తం మనిషికి ప్రాణాధారం. రక్తదానం చేసిన ప్రతి సారి, ప్రతి మనిషి మానవతతో ''మూడు ప్రాణాలను'' కాపాడే బృహత్తర ఉదాత్త కార్యం చేపట్టిన ఉత్తమ సందర్భమే!

మన దేశ రక్తం చరిత్ర చూద్దాం!

ఏడాదికి 4.50 లక్షల వరకు జరిగే రోడ్ ఏక్సిడెంట్లకు బలౌతున్న 1.50 లక్షల ప్రాణాలకు మరియు 4.50 లక్షణ క్షతగాత్రులకుహొ కారణమౌతున్న "చోదకుల అజ్ఞానం మరియు రహదారుల అద్వాన్న వ్యవస్థ'' ను భరిస్తున్న ఈ దేశప్రజల సహనం అభినందనీయం. సర్వే గణాంకాల ప్రకారం, ఈ ప్రమాదాలన్నిటి ఫలితంగా, ఏడాదికి 6 కోట్ల ఆపరేషన్లు అవసరం పడుతుంటే, రక్తం యొక్క అవరం ఏమేర ఉంటుందో అంచనా వేయవచ్చు! హొఇలా గత ఏడాది 200 దేశాల రహదారి ప్రమాదాల చరిత్రలో మొదటి స్థానంలో నిలిచిన ఘనతకూడా ఈదేశానిదే అనే చేదు నిజం భీతిగొలుపుతుంటే, ఈ ప్రమాదాల్లో 65 శాతం కేవలం "అధిక వేగం" వల్లనే అని, వాటిలో చాలావరకు జరిగే ప్రాణ నష్టంహొ సకాలంలో వైద్య సహాయం అందక అనే మరో నిజం మరింత ఆందోళన కలిగిస్తుంది!

ఈ లెక్కన పెరుగుతున్నహొ ప్రమాదాలలో, క్షతగాత్రుడు 30 నుండి 40 శాతం రక్తాన్ని కోల్పోతే గనుక వెంటనే రక్తం ఎక్కించాలి లేనిచో జరిగేది మరణమే! అందుకే ప్రమాదాల బారిన పడినవారికి సకాలంలో రక్తం అందక కూడా మరణాలు సంభవిస్తున్నాయి! అమెరికా లాంటి అభివృద్ధిచెందిన దేశాల్లోనే ప్రతి రెండు సెకన్లకు ఏదో ఒక రోగికి రక్తం ఎక్కించే అవసరం పడుతుంటే, ప్రపంచంలో రక్తం యొక్క ప్రాధాన్యతను అంచనా వేయవచ్చు.

రక్తం అవసరాన్ని ఎదుర్కొనే దేశాల్లో ఆఫ్రికా దేశాలు ముందు వరసలో ఉంటే,హొ ప్రపంచం మొత్తం మీద మనదేశమే ముందుంది. సేకరణలో, గత సంవత్సరం మన దేశం ఒక కోటి ఇరవై లక్షల యూనిట్ల సామర్థ్యానికిహొ చేరుకున్నాగాని, సేకరణకు 400 రెట్లు అవసరాన్ని ఎదుర్కొంటున్ననాం. ఇదే సమయంలో ప్రపంచం మొత్తానికి అదనంగా అవసరపడింది 10 కోట్ల యూనిట్లైతే, కేవలం మన దేశానికే అది 4 కోట్ల యూనిట్లు పైచిలుకే అన్నమాట! రక్త సేకరణలో యూరప్ దేశాలు చాలా ముందుంటాయి. ఆస్ట్రియా, స్విట్జర్లాండ్ వంటి చిన్నదేశాలలో సైతం అత్యధికంగా 66శాతంతో,హొ వారి ప్రతి 1000 జానాభాలో 114 వరకు దాతలు ముందుకు వస్తుంటే మన దేశంలో అలా కేవలం 8 మంది మాత్రమే రక్త దానం ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు.

మనిషి ప్రమాదాల బారిన పడినపుడు, శరీరం కాలిన సందర్భాలు, గుండె ఆపరేషన్లు, అవయువ మార్పిడి, రక్తహీనత, దీర్ఘకాలిక కేన్సర్ వ్యాధులు మొదలగు అనేక అత్యవసర సమయాలలోహొ రక్తం అన్నిరకాల వయసులవారికి అవసరం పడుతుంది.

ఎంతో విలువైన రక్తంలో ఉండే ప్లాస్మా, ఎర్ర రక్త కణాలు, తెల్ల రక్త కణాలు మరయు ప్లేట్ లెట్స్‌హొ ఇలా దేనికదే అమృత తుల్యం! వీటిలో రోగికి ఏది అవసరమో దాన్నే నిర్ణయించి వైద్యులు ఎక్కిస్తారు. ఈ ప్రక్రియనే సాధారణ క్రమంలో రక్తం ఎక్కించడం అని అంటారు.హొ పోషకాహారం లేక పేదవారకి రక్త హీనత వస్తుంటే, మారిపోయిన మోడ్రన్ ఆహారపు అలవాట్లతో ధనికులకు అది మరో రోగ రూపంలో సంక్రమిస్తుంది. ఎతా వాతా ఈ మధ్య కాలంలో రోజు రోజుకి క్లిష్టతరమౌతున్న సిజేరియన్ వంటి ప్రతి మేజర్ ఆపరేషన్ తోబాటు, లుకేమియా, మూత్రపిండ వ్యాధులు వంటి దీర్ఘకాలిక వ్యాధులు పెరిగిపోయి, బాహ్య రక్తం యొక్క ఆవశ్యకతను విపరీతంగా పెంచేసాయి. తత్ఫలితంగా, సామాన్యులకు తెలియని రక్తదానమనే ప్రక్రియ, నేడు ఎంతో ప్రధాన్యతను సంతరించుకుంది.

హొఇంతటి విలువైన రక్తం,హొ దాతలనుంచి సేకరించడం ఒక ఎత్తైతే, నిర్దేశిత ప్రమాణాలతో దాన్ని శుద్ధిచేసి, నిలువ ఉంచి అవసరార్థులకు సకాలంలో దాని కాలపరిమితి మించకుండా అందించడంహొ ఒకరకంగా యజ్ఞతుల్యమనే చెప్పాలి. ఇక్కడే సామాన్యులకు తెలియని అనేక అంశాలు ఇమిడి ఉన్నాయు.

ఇక మొదటగా ఈ రక్తదాన ఆవస్యకత, విధానాలను గురించి తెలుసుకుందాం.

ప్రతి ఆరోగ్యవంతుని శరీరంలో 4 నుంచి 6 లీటర్ల రక్తం ఉంటుంది. స్త్రీలలో కంటే మగవారిలో రక్తశాతం కాస్త ఎక్కువే! అదికూడ బరువు, పొడుగును బట్టి ఇంకాస్త ఎక్కువగా ఉంటుంది. మానవ శరీరంలో ఉండే రక్తాన్ని బట్టి 2 నుండి 4 లీటర్లు కోల్పోతే మరణం కూడా సంభవిస్తుంది.

ప్రతి ఆరోగ్యవంతుడు తన జీవితకాలంలో అంటే, 18 నుండి 60 ఏళ్ళలోపు వయసులో, రక్త దానం చేయవచ్చు, ఐతే వారిహొ రక్తంలో ప్రతి వంద మిల్లిలీటర్లకి హెమోగ్లోబిన్ 12.50 గ్రాములు తక్కువ కాకుండా ఉండాలి. ఈ కాలంలో ఎన్ని సార్లు రక్తదానం చేయవచ్చు అనేదానికి, పెరిగిపోతున్న ప్రత్యేక అవసరాల దృష్ట్యా ఒక్కో అవసరానికి ఒక్కో రకంగా ఈ అవధి ఉంది. ఉదాహరణకి పూర్ణ రక్తం (హొల్ బ్లడ్) ఇవ్వడానికి మూడు నెలల అవధి అవసరం. ఐతే ప్రత్యేక ప్రక్రియ ద్వారా కేవలం ప్లేట్ లెట్స్ మాత్రం ఇవ్వడానికి, రక్తదానం చేసిన తరువాత కనీసం వారం ఆగి, ప్రతి సారి 3 వారాల వ్యవధులలో, సంవత్సరానికి 24 సార్లవరకు మించకుండా వాటిని ఇవ్వవచ్చు. ఇక కేవలం ప్లాస్మా దానం చేయడానికైతే, అదే అవధులలో సంవత్సరానికి కేవలం 13 సార్లకు మించి ఇవ్వకూడదు. అలాగేహొ ప్రత్యేకించి ఇచ్చే ఎర్ర రక్త కణాలకైతే మాత్రం, ప్రతి రక్తదానం తరువాత మూడునెలలు ఆగవలసి ఉంటుంది. పూర్ణ రక్తం తప్ప, విడి విడి రక్తపదార్థాలు ఇవ్వడం ప్రతి చోట వీలుకాదు, అధునాతన మౌలిక వసతులు గల ఎంపిక చేసిన హాస్పటల్ లేదా రక్తనిధుల వద్దమాత్రమే వీలుపడుతుంది.



హొఈ అవధులు, రక్తంలోని ఒక్కో మూలకం తిరిగి స్వతహాగా వృద్ధిచేందే సమయాలను, ఒక సామాన్య మానవ శరీరం పునరుత్పత్తిచేయగల సాధారణ సామర్థ్యాన్ని బట్టి, నిపుణులైన పరిశోధకులు, డాక్టర్లు అంచనా వేసినవి. ఇవి ప్రతి మనిషికి ఒకేరకంగా ఉంటాయని చెప్పలేం. అందుకే రక్తదానం చేసే ప్రతి సారి ప్రత్యేక పరీక్షలద్వారానే వైద్యులు సరైన నిర్ణయం తీసుకుంటారు.

హొరక్తదానం చేస్తే, నీరసపడిపోతాం, రక్తం కోల్పోతాం అనేవి భయంతో కూడిన అపోహలే తప్ప, నిజానిజకి క్రమ రక్తదానం అనేది,హొ ఆరోగ్యవంతునికి ఎంతో ఉత్తేజాన్నిచ్చే ప్రక్రియ. రక్తదానం చేయడం వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయి. ఊబకాయానికి దూరం కావడమే కాక కాలేయం, క్లోమం ఆరోగ్యంగా ఉండటానికి రక్తదానం ఎంతో ఉపయోగం. కేన్సర్, గుండెజబ్బుల వంటి వాటిని దూరం పెట్టవచ్చు. ముఖ్యంగా రక్తంలో అధికంగా ఇనుము పేరుకుకు పోయే వారు క్రమంగా రక్తదానం చేయడం వల్ల వారికి పైన పేర్కొన్న జబ్బులు వచ్చే రిస్కును చాలా వరకు తగ్గించవచ్చు.

మానవ శరీరం ప్రతిరోజు పావు నుండి రెండు లీటర్ల వరకు రక్తాన్ని ఉత్పత్తి చేసుకొంటుంది. అలాగే రక్తం దానం చేసిన 48 గంటల్లోనే శరీరం తన రక్తం యొక్క పరిమాణాన్ని ప్లస్మాను పెంచుకోవడం ద్వారా భర్తీచేసుకొంటుంది, ఐతే ఎర్ర రక్తకణాల స్థాయి మామూలు స్థితికి రాడానికి మాత్రం ఎక్కువలో ఎక్కువగా 2 నెలలు వరకు పట్టవచ్చు. మంచి పోషకాహారాం తీసుకొనేవారికి ఈ కాల పరిమితి ఇంకా తగ్గిపోవచ్చు.

రెండవ ముఖ్యమైన ప్రక్రియ ''శుద్ధి మరియయు నిలువ" చేయడం.

మన పాతసినిమాలలోలా, ఒక ప్రక్క దాత చేతినుండి రక్తాన్ని గొట్టంద్వారా సీసాలోనికి తీస్తూ అదే సీసానుండి వేరొక గొట్టం ద్వారా రోగికి అక్కడే ఎక్కించి నట్లు చూపేవారు. నిజానికి అలా జరగదు. అనేక సందర్భాలలో రోగికి రక్తం అవసరం పడినపుడు, అదే గ్రూపు దాతలను తీసుకు రమ్మని వైద్యులు చెబుతారు. కాని అదే గ్రూపు దాత దొరకకపోయినాగాని, దొరికిన దాతనుండి రక్తం సేకరించి నిలువ చేసుకొని, రక్తనిధినుండి రోగికి అవసరమైన గ్రూపు రక్తం తిసుకొనిహొ ఎక్కిస్తారు. అలాగే ఫలానా గ్రూపు రక్తం అవసరం పడింది కావున ఆ గ్రూపు దాతలు వెంటనే కావాలి అనే సందర్భంలో కూడా పైవిధానంలో సరాసరి ఎక్కించేంత సులువైనదీ కాదు,హొ ఈ రక్తాన్ని బదిలీ చేసే ప్రక్రియ!హొ దానికి వైద్యరీత్యానూ అలాగే చట్టంలోనూ నిర్దేశించిన కొన్ని నిర్ధిష్టమైన ప్రమాణాలు,పద్దతులు, దశలు ఉన్నాయి. మన దేశంలో రక్తం- దానం ద్వారా సేకరణ, శుద్ధి, నిలువ, సరఫరా, బదిలీ మరియు మార్పిడి అనేది 1940లో చేసిన డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం మరియు తదనంతర సవరణలకు లోబడిన పరిధిలో, భారత డ్రగ్ కంట్రోలర్ నియంత్రణలో చేపట్టబడవలసిన చట్టబద్ధ ప్రక్రియ.హొ

ఇక రక్తనిర్మాణం చూద్దాం!

రక్తంలో ప్రధానంగా ఉండే ప్లాస్మా- ఇనుము, నీరు ప్రోటీన్స్, న్యూట్రియెంట్స్,వ్యర్థాలు, వాయువులు వగైరాలతో షుమారు 55 శాతం ఉంటుంది. ఇక రెండో ప్రధానమైనది ఎరిత్రోసైట్స్ అనబడే ఎర్ర రక్త కణాలు . ఇవి రక్తంలో షుమారు 44 శాతం వరకు ఉంటాయి. సాధారణంగా రక్తం అవసరం పడింది, ఎక్కించాల్సి వచ్చింది అని అంటే గనుక, అధిక సందర్భాలలో అవసరపడేది ఈ ఎర్ర రక్తకణ ద్రవమే. ఇక మనం తరచుగా చెప్పుకొనే "హెమోగ్లోబిన్", ఈ ఎర్రకణాలలో ఉండేదే. దీనిలోని ప్రధానమైన ప్రొటీన్, మనం ఊపిరితిత్తులలోకి పీల్చే గాలినుండి, ఆక్సిజన్ నుహొ శరీరంలోని కణజాలాకి చేరవేయడం దీని ప్రధాన పని! ఇక ఆఖరిగా, అతితక్కువ పరిమాణంలో ఉండే తెల్ల రక్త కణాలు మరయు ప్లేట్ లెట్స్. ఇవి మొత్తంగా రక్తంలో ఉండేది 1శాతమే ఐనా, ఈ మధ్య కాలంలో వీటి లేమి, ఎంతోమందిని ప్రాణాపాయ స్థితికి తీసుకుపోతున్న సందర్భాలు, ఎంతగానో కలవరపెడుతున్న విషయం మనందరకూ తెలుసు.

ఇలా రక్తంలోని ఈ మూలకాలను అవసరాన్ని బట్టి రోగికి సమకూర్చే ఈ ప్రక్రియ ఎంతో ప్రాధాన్యత సంతరించుకొంది.

ఇక రక్తదాన విధానం చూద్దాం!

ముందుగా, ఎంపిక చేసిన ఆరోగ్యకర వాతావరణంలోహొ లేదా స్టెరైల్ థియేటర్లలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయవలసి ఉంటుంది.దాతల వివరాలు, చట్టపర అవసరలాకు తప్ప, మిగతా చోట్ల గోప్యంగా ఉంచబడతాయి! పరీక్షల అనంతరం వీలును బట్టి, ఒక వ్యక్తి తన శరీరంలో ఉన్న ఐదు లేదా ఆరు లీటర్ల రక్తం నుండి ఒక యూనిట్ అంటే, 350 మి.లీ రక్తాన్ని ఇవ్వవచ్చు. కొద్దిగా అదనపు రక్తాన్ని పరీక్షల కొరకు కూడాతీస్తారు. ఇలా తీసిన రక్తం సంచీలు 8 గంటలలోపు కేంద్రాలకు చేరవేసి ఉంటుంది. నిజానికి ముందుగా హెచ్ ఐ వి, జైకా, సిఫిలిస్ వంటి వ్యాధికారక పరీక్షలు, ఏంటిబాడీల పరీక్షలుహొ వంటి షుమారు ఇక డజను వరకు పరీక్షలు అవసరం పడతాయి! సాధారణంగా ఇక్కడే తప్పులు దొర్లే అవకాశం ఉంది. రక్తాన్ని సరైన రీతిలో శుద్ధిచేసి నిలువ చేసే ప్రమాణాలు సన్నగిల్లుతున్నాయి. ఇలా ప్రమాణాలు లేని రక్తాన్ని ఎక్కించుకొన్న వారు, క్రొత్త వ్యాధుల బారిన పడే సందర్భాలు, అవాంచిత రియాక్షన్ల వల్ల మరణాలు పెరిగిపోతున్నాయి. అలా పరీక్షలు పూర్తిచేసి నెగెటివ్ వచ్చిన రక్తానికి సంబందించిన సంచీలను మాత్రమే, ఒ, ఎ, బి, ఎబి గ్రూపులు మరియుహొ ఆర్ హెచ్ రకాల వారీగా రికార్డుచేసిన పిదప సెంట్రీఫ్యూజ్ విధానం ద్వారా పూర్ణ రక్తాన్ని- ప్లాస్మా , ఎర్రరక్తకణాలు మరియు ప్లేట్ లెట్స్ లుగా వేరుచేసి ఆయా ప్రత్యేక ఉష్ణోగ్రతల వద్ద నిర్దేశిత యూనిట్లలో భద్రపరుస్తారు. రోగి ఇన్ఫెక్షన్ల బారిన పడకుండాను మరియు అవాంచిత రియాక్షన్లనుండి అధిక భద్రతకొరకు, అవసరమనుకున్నచో, రోగికి ఎక్కించే రక్తం నుండి తెల్లరక్తకణాలను పూర్తిగా బైటకు తీసివేయడానికి, ల్యూకోరిడక్షన్ అనే మరొక ఖరీదైన ప్రక్రియను కూడా చేపడతారు. ఈ పరీక్షల వివరాలన్నీ 24 గంటల లోపలే ఆయా శుద్ధికేంద్రాలకు చేరవేయవలసి ఉంటుంది . అలాగే పోజిటివ్ ఫలితాలు వచ్చిన రక్తాన్ని తిరస్కరించడమేకాక, ఆ దాతకు గోప్యంగా ఆ వివరాలు తెలిపి తగు వైద్యం కొరకు సూచిస్తారు. ఇక ఆయా గ్రూపుల యెక్క రక్త ప్రాధాన్యతలు విషయానికొస్తే, 38శాతం జనాభాకు అవసరపడే అత్యంత సాధారణ గ్రూపు రక్తం "ఓ" గ్రూపు.హొ అందువల్ల దీని అవసరం చాలాఎక్కువ. 36శాతం తో తరువాత స్థానం ''ఎ'' గ్రూపుది. మిగిలినవన్నీ 10శాతం లోపే. 1శాతంకంటే తక్కువగా చిట్టచివరి స్థానంలో ''ఎబి నెగెటివ్'' ఉంది. ఇంతవరకు ఈ ప్రక్రియ బాగానే ఉంది, కాని" డిమాండ్-సప్లై" ప్రకారం చూసినా, నాణ్యతా ప్రమాణాల ప్రకారం చూసినా, రోగికి రక్తం ఎక్కించే సమయం వచ్చే సరికి అనేక తేడాలు దొర్లుతున్నాయి. నిజానికి రక్తదాన యజ్ఞంలో మనదేశంలోనే కాక, ప్రపంచ వ్యాప్తంగా, రెడ్ క్రాస్, రోటరీ క్లబ్, సేవ్ లైఫ్ వంటి లాభాపేక్ష లేని స్వచ్ఛంద సంస్థల పాత్ర బహు ప్రశంసనీయం. ఈ మధ్యకాలంలో వ్యక్తుల అభిమాన సంఘాల పాత్ర కూడాపెరిగింది. నిజానికి, సేకరించిన రక్తం సంచీలు 8 గంటలలోపు కేంద్రాలకు చేరవేస్తారు. మొత్తంగా రక్తం 42 రోజులు మించి నిలువ ఉండదు. అలాగే ప్రత్యేకంచి ఎర్ర రక్తకణాలు 6 డిగ్రీల సెంటిగ్రేడ్ వద్ద 42 రోజుల వరకు మాత్రమే నిలువచేసే వీలుంది. ప్లేట్ లెట్స్ ను మామూలు ఉష్ణోగ్రతవద్ద నిరంతరం కలియతిప్పే మిషన్లలో 5 రోజుల వరకు నిలువ ఉంచే వీలుంటేహొ ప్లాస్మా మరియు క్రయో ద్రవాలు మాత్రం గడ్డకట్టే ఉష్ణోగ్రత వద్ద ఫ్రీజర్లలో ఒక సంవత్సరం వరకు నిలువ ఉంచే వీలుంది. ఇదంతా ఖరీదైన ప్రక్రియ. రక్తం ఇచ్చిన దాత మరలా 3 నెలల వరకు ఇచ్చే వీలుండదు. ఆ లెక్కన అవసరాలను అంచనా వేసుకొంటూ, డిమాండ్ ప్రకారం క్రమం తప్పకుండా దాతలను చైతన్య పరచు కార్యక్రమం "నిరంతరం" చేపట్టుట,మన అందరి కర్తవ్యం. అలా కాక ఒక సీజన్‌లో, రాజకీయ ప్రేరేపిత కార్యక్రమాల పేర మూకుమ్మడిగా రక్తదానం చేసేస్తున్నారు. ఇది పరిమిత సామర్థ్యం లోపు ఉంటే మంచిదే కాని దాని నిలువ, 42 రోజుల లోపు సకాల వినియోగం వంటి కఠిన నిబంధనల ప్రకారం, ఒక సమయంలో అతివృష్టితో అధిక రక్త సేకరణకూడా నిరుపయోగమౌతూ, ఆ వెంబడే వచ్చే సీజన్‌లో అనా వృష్టితో అవసరమైన రక్తం దొరకనిహొ పరిస్థితి ఉంటుంది. అలాగే నియమిత ప్రమాణాలు లేని రక్తనిధులలో అంటే సరైన మౌలిక వసతులు లేని బ్లడ్ బేంక్స్ లలోహొ నిలువ చేసిన రక్తంలో, పైన తెలిపిన కారణాలరీత్యా, అధిక శాతం నిరుపయోగమవుతూ ఉంది. అందుకే దాతలను, క్రమానుగతంగా దానం ఇచ్చేటట్లు చైతన్యపరచవలసిన కార్యక్రమానికి ఇటు ప్రభుత్వము, అటు స్వచ్ఛంద సంస్థలతోబాటు, ప్రజలను కూడా నిరంతరం భాగస్వాములను చేయాల్సిన అవసరం ఎంతో ఉంది.హొ మహారాష్ట్ర, పంజాబ్, కేరళ రాష్ట్రాలు 35 శాతం అదనపు నిలవలతో, రక్తసేకరణలో చాలా ముందుంటే, మిగతా రాష్ట్రాలు వెనుకబడి ఉన్నాయి.అంటే ప్రతి 1000 జనాభాలో నేడు ముందుకువస్తున్న 8 మందికి బదులు కనీసంహొ 35 మంది వరకు సంవత్సరానికి ఒకసారి తప్పని సరిగా రక్తదానం చేస్తే తప్ప మన అవసరాలు తీరవు. అలాగేమనదేశంలోని రక్తనిధులలో రక్తం అన్నివేళలలో నిండుగా ఉండేలా చూడడం ప్రభుత్వంతోబాటు మనందరి విధి.హొ ఈ దిశగా అడుగులు వేసిన నాడు, 140 కోట్లకు దరిజేరుతున్న మన జనాభాకు, భవిష్యత్తులో రక్తం కొరత అనేది లేకుండా ఎందరో క్షతగాత్రుల ప్రాణాలను నిలుపవచ్చు.



పొలమూరి ప్రసాదరావు
సామాజిక, పర్యావరణ మరియు సాంకేతిక విషయ నిపుణుడు
9440147978

## సందేశాత్మక చిత్రం 'ఓ' ఒన్ మెన్ : యారం కాళిదాస్




**విజయవాడ,ప్రజాపాలన :** నేటి సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సమాజానికి ఒక మంచి సందేశాన్ని అందించాలన్న ధ్యేయంతో "ఓ" ఒన్ మేన్ అనే చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు చిత్ర నిర్మాత, దర్శకులు యారం కాళిదాస్ తెలిపారు. గాంధీనగర్ లోని ప్రెస్ క్లబ్ లో మంగళవారంనాడు చిత్రం విశేషాలను విలేఖరులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్రకథ ఒక పాత్రలోనే ఇమిడి ఉంటుందని పేర్కొన్నారు. కేవలం ఒక రోజులోనే ఈ చిత్రాన్ని చిత్రీకరించామని కేవలం రెండునర్ర గంటలలోనే ఈ చిత్రాన్ని పూర్తి చేయడం విశేషమన్నారు. ఈ చిత్రానికి మాటలు, పాటలు, స్క్రీన్ ప్లే తానే సమకూర్చుకున్నానని పేర్కొన్నారు. చిత్రంలో కరుణరసం, హాస్యం, క్రైం సమపాళ్ళలో సమకూర్చామని తెలిపారు. కథతో పాటు పాటలు నేటి తరానికి అణుగుణంగా రూపొందించామని అన్నారు. చిత్రాన్ని ప్రతీ ఒక్కరూ ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. కళారత్న మిమిక్రి ఆర్టిస్ట్ సిల్విస్టార్ మాట్లాడుతూ కష్టం విలువ తెలుసు కాబట్టే ఒన్ మెన్ చిత్రాన్ని యారం కాళిదాసు నిర్మించారని కొనియాడారు. సందేశాత్మకతతో స్త్రీదేవత అనే మంచి చిత్రం తీశారని ఆ చిత్రం లాగే ఈ చిత్రాన్ని కూడా సందేశాత్మకతతో నిర్మించారని, కరోనా నేపద్యంలో ఓటీటీ లో ఈ నెల 7న విడుదల చేస్తున్నారని పేర్కొన్నారు. సమాజానికి చాలా మంచి చిత్రాలు అవసరమని ఆయన మరిన్ని చిత్రాలు ప్రజా శ్రేయస్సు కోసం తీయాలని కోరారు. ఈ సమావేశంలో సినీ ప్రముఖులు గోపి, గాబ్రియేల్,సీనియర్ పాత్రికేయులు దుర్గారావు పాల్గొన్నారు.

## బట్టలు పంపిణీ చేసిన మెగా ఫ్యాన్స్



**గోనెగండ్ల ప్రజాపాలన న్యూస్:-**గోనెగండ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాత్రి పూట వాచ్ మెన్ గా పనిచేస్తున్న రామకృష్ణకు మెగా ఫ్యాన్స్ తాలూకా అధ్యక్షులు రాహుల్ సాగర్ ప్రధాన ఉపాధ్యాయులు అయ్య స్వాములు చేతులమీదుగా బుధవారం రోజు వాచ్ మెన్ కు యూనిఫామ్ కుట్టు బట్టలను అందించారు,ఈ సందర్భంగా ప్రధాన ఉపాద్యాయులు అయ్య స్వాములు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు నేడు పనులతో తమ పాఠశాలకు పూర్వవైభవం వస్తుందని తెలిపారు, అందులో భాగంగానే పాఠశాలకు రాత్రి పూట వాచ్ మెన్ అవసరం అని భావించి నియమించడం జరిగిందని అన్నారు, వాచ్ మెన్ గా విధులు నిర్వహించే రామకృష్ణ కు బయటి వ్యక్తులు గుర్తించేలా యూనిఫామ్ ను కుట్టించి ఇచ్చిన మెగాఫ్యాన్స్ సేవా సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో మెగాఫ్యాన్స్ మండల అధ్యక్షులు మాలిక్, చాంద్, పాల్గొన్నారు,

# రైతు, రైతు కూలీలకు అండగా ఐదు మండలాల పర్యటన

### అట్లూరి విజయ్ కుమార్ వినుకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి



**వినుకొండ, ప్రజాపాలన :** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ తీసుకొన్న నిర్ణయంలో భాగంగా మరియు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఢిల్లీలో రైతు చేస్తున్న దీక్షకు మద్దతుగా వినుకొండ నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల పర్యటన చేసి పెద్ద ఎత్తున రైతులను ఏకం చెయ్యాలని ఈరోజు మొదటిగా శావల్యాపురం మండలం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వినుకొండ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అట్లూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ మా నాయకులు నేషనల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర రథసారథులు పిసిసి అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజానాధ్ ఇచ్చినటువంటి పిలుపుమేరకు వినుకొండ నియోజకవర్గంలో ఐదు మండలాల పర్యటన కార్యక్రమాన్ని ప్రారంభం చేస్తూ రైతు, రైతు కూలీలను ఏకం చేసి పెద్ద ఎత్తున వినకొండ నడిబొడ్డున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున రైతులకు మద్దతు గా నిరసన కార్యక్రమం చేస్తామని విజయ్ కుమార్ అన్నారు. అంతేకాక ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వల్ల ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ, క్రైస్తవులు లు ఎంతో ఇబ్బంది పడుతున్నారని ఇదే సామాజిక వర్గానికి చెందిన పేద వర్గాలను అన్యాయం చేస్తున్న ప్రభుత్వాల మెడలు వంచి పేదలకు పేదలకు అండగా రాహుల్ గాంధీ నాయకత్వంలో పేద ప్రజలను కాపాడతామనీ కాంగ్రెస్ పార్టీ పిలుపునివ్వడం జరిగింది అన్నారు. శావల్యాపురం మండల అధ్యక్షులు నూకల వెంకట్రావు మాట్లాడుతూ మన ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన రైతు రైతు కూలీల బిల్లుకు వ్యతిరేకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మెడలు వంచి రైతుకు అండగా రేపు జరగనున్న నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేసే దిశగా ఐదు మండలాల పర్యటన ఈరోజు శావల్యాపురం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. నిన్న పేదల ఇళ్ల పట్టాల పంపిణీ లో ఎన్నో అవకతవకలు జరిగాయని అన్యాయానికి గురైన పేదలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉండి మీ వెన్నంటే ఉండి మీ సమస్యలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అట్లూరి విజయ్ కుమార్ నాయకత్వంలో ఈ నియోజకవర్గంలో పేద ప్రజలకు అండగా నిలుస్తామని వెంకట్రావు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా ప్రొటెక్షన్ ఫోర్స్‌కు గుర్తింపుగా టోపీలు పంపిణీ : నారాయణ భట్టు





**బాపట్ల, ప్రజా పాలన :** ఇండియన్ రెడ్ క్రాస్, బాపట్ల - సొసైటీ ఆధ్వర్యంలో మహిళా ప్రొడక్షన్ కోర్సుకు గుర్తింపుగా టోపీలు పంపిణీ కార్యక్రమం బాపట్ల పురపాలక సంఘంలో జరుపబడినది.

ఈ కార్యక్ర మానికి బాపట్ల కమిషనర్ ఏ భాను ప్రతాప్ మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాలలో పాల్గొనే వారికి గుర్తింపు నిబద్ధత అవసరమని ఆ దిశగా రెడ్కస్ సొసైటీ వారు కౌఫ్, విజిల్, గ్లౌజ్, తదితర సమగ్రి అందించటం ఒక మనోహరమైన విషయమని అని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కార్యదర్శి నారాయణ బొట్టు ఎండి సాధిక్, పానకాల రాయుడు, మహిళ మహిళా పోలీసులు, వాలెంటర్లు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం నిర్మాణానికి నిధుల సేకరణ

**కంచికచర్లజనవరి6ప్రజాపాలన:** రామ జన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అ యోధ్యలో నిర్మించను న్న శ్రీ రామాలయం నిర్మాణా నికి అవసరమైన నిధుల సేకరణ మండలంలోని పరి టాల గ్రామంలో ఈనెల 16 న ప్రారంభించనున్నట్లు శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర పశ్చిమ కృష్ణా జిల్లా స హ అభియాన్ ప్రము ఖ్ కొమరగిరి వాచస్పతి నేడు ఒక ప్రకటనలో తెలి పారు. ఇందులో భాగంగా బుధ వారం నాడు పరిటా ల షిర్డీసాయి ఆలయంలో రామ సేవకుల సమావేశం



జరిగింది. అయోధ్యలోని శ్రీ రామాలయ నిర్మాణంలో ప్రతి హిందువు భాగస్వాము లు కావాలని వాచస్పతి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ వి భాగ్ ప్రచారక్ నవీన్, అర్చక పరిషత్తు ఆధికార ప్రతి నిధి ఏకాంబర శర్మ ,గుదె హరి , డాక్టర్ వీరాస్వామి, నాగ బాబు, జిల్లా అభియాన్ ప్రముఖ్ కృష్ణారెడ్డి రె డ్డి, సహ అభియాన్ ప్రముఖ్ వా చస్పతి, కార్యాలయ ప్రముఖ్ నరసింహ రావు, జగదీష్ , లక్ష్మీనారాయణ త దితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ క్యాలండర్ మాత్రమే కార్యాలయంలో ఉండాలి

### -విద్యుత్ శాఖలో కీలకనిర్ణయం

**గుంటూరు, ప్రజాపాలన :** విద్యుత్ శాఖ కార్యాలయాలలో ప్రభుత్వ క్యాలండర్ మాత్రమే కార్యాలయంలో ఉండాలి అని విద్యుత్ శాఖలో కీలకనిర్ణయంతీసుకుని ఆదేశాలు జారీచేశారు. విద్యుత్ శాఖలో సుమారు ముప్పయి ఒక్క సంఘాలు ఉన్నాయి ఈ సంఘాలలో కొన్ని రాజకీయ పార్టీలకు అనుబంధం గా ఉండి ప్రతి సంవత్సరం క్యాలండర్ డైరీ లు వేసి ఆయా ప్రభుత్వ కార్యాలయాలలో వినియోగదారులు చూసే విధంగా పబ్లిసిటీ ఇవ్వడం జరుగుతుంది. ముఖ్యంగా ఆయా పార్టీల నాయకుల ఫొటో లను ప్రదర్శిస్తారు. ఈ ప్రదర్శన లో కొంతమంది ఉద్యోగుల లో మనస్పర్థలు వచ్చి కొన్ని విభాగాలుగా విడిపోవడం జరుగుతుంది. దీనివల్ల ఉద్యోగుల విధి నిర్వహణలో కొంత లోపం ఏర్పడి సంస్థ అభివృద్ధి కి ఆటంకంగా మారింది. ఇటువంటి పరిస్థితులను నివారించడానికి విద్యుత్ శాఖ స్వయంగా క్యాలండర్, డైరీలు ముద్రించి ఆయా ప్రభుత్వ కార్యాలయాలలో ఏర్పాటు చేయాలి అని, ప్రైవేట్ పబ్లిసిటీకి అవకాశం ప్రభుత్వ కార్యాలయం ఆవరణలో ఉండరాదు అని, దీనిపై ట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ పేరుతో ఆదేశాలు జారీచేశారు. ఈ ఆదేశాల పై సమాజంలో విద్యుత్ పొదుపుపై ప్రజల్లో అవగాహన కలిపించే యన్. జి. ఓ సంస్థలు, విద్యుత్ వినియోగదారుల సేవా సంస్థలు స్వాగతిస్తున్నారు ఈ నిర్ణయం పై ట్రాన్స్కో యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజలకు చేరువలో పైన్ ఆపిల్



**పొన్నూరు, ప్రజాపాలన :** పొన్నూరు పరిసర గ్రామాల ప్రజలకు పైన్ ఆపిల్ ను చెరువులోకి తెచ్చారు అల్తాఫ్.ఇటీవల పొన్నూరు పట్టణంలో పైన్ ఆపిల్ హోల్‌సేల్ వ్యాపారాన్ని ప్రారంభించామని అల్తాఫ్ తెలిపారు. వీటిని కేరళ రాష్ట్రం నుండి దిగుమతి చేసుకున్నామన్నారు.ఎన్నో పోషక విలువలు కలిగిన పై న్ యాపిల్ గురించి మరిన్ని విషయాలు ప్రజలకు అందించారు. తియ్యగా.. కొంచెం పుల్లగా.. తింటుంటే తినాలనిపించే పైనాపిల్ లో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయన్నారు . హెల్తీయెస్ట్ ఫ్రూట్ గా పైనాపిల్ కు మంచి పేరుందని పేర్కొన్నారు. ఇందులో జీరో ఫ్యాట్, జీరో కొలెస్ట్రాల్, పుష్కలంగా విటమిన్ ఏ, బి, సీ, పొటాషియమ్, మాంగనీస్, కాపర్ ఉంటాయని చెప్పారు. ప్రొటీన్స్, మినరల్స్, పోషకాలు మెండుగా పైన్ యాపిల్ లో ఉంటాయని వెల్లడించారు. సరసమైన ధరలకే విక్రయించడంతో ప్రజలు పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు.

# ప్రజానీకం జగన్‌ను దేవుడిలా కొలుస్తున్నారు



- టీ డీ పీని క్రైస్తవులు నమ్మవద్దు....
- బీజేపీ, జనసేనతో బాబు చీకటి రాజకీయాలు..
- లోకేష్ కు.. ఎన్టీఆర్ కు నక్కకు నగలోకానికి ఉన్నంత తేడా ఉంది...
- అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షుడు లింగం జాన్ బెన్నీ.

**గుడ్లవల్లేరు, ప్రజాపాలన :** గుడ్లవల్లేరు తన నివాసంలో అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు జాన్ బెన్నీ లింగం మాట్లాడుతూ పిచ్చెక్కిన కుక్కలా వాగుతున్న చంద్రబాబు అంటున్నట్లు గా సీఎం వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి గాలి ముఖ్యమంత్రి కాదని ఆయన్ను రాష్ట్ర ప్రజలు దేవుడిలా కొలుస్తున్నారు అని అన్నారు. ప్రజా సంక్షేమంతో జగన్ అన్ని వర్గాలకు దగ్గర అవుతున్నారని ఆయనపై బురద జల్లుడు కార్యక్రమాన్ని బిజేపి, జనసేనతో కుమ్మక్కయిన చంద్రబాబు చేపట్టారా? అని ప్రశ్నించారు. చీకటి రాజకీయాలు చేయడం బాబుకు కొత్త ఏమి కాదన్నారు ఆనాడు గుళ్ళను కాల్చివేసినందుకు గడ్కరీ తో కుమ్మక్కైన బాబు తన కేసులను ఎత్తివేయాలంటూ చిదంబరం వద్దకు చీకట్లో ముసుగు వేసుకుని వెళ్లాడు అన్నారు. ప్రస్తుతం బిజేపీ ,జనసేన తో కలిసి హిందువుల ఆరాధ్య దేవుళ్ళ విగ్రహాలన్నీ ధ్వంసం చేయించి అపచారం చేస్తున్న బాబుని ఎప్పటికీ ప్రజలు క్షమించరని అన్నారు. అలాగే ఎన్టీఆర్ రెండు తెలుగు రాష్ట్రాల ఆరాధ్య దైవం అని అన్నారు ఆయనతో సమానంగా లోకేష్ కు ప్రజల్లో ఆదరణ ఉందని బాబు చెప్పుకోవడం కాకి పిల్ల కాకికి ముద్దు అన్న చందంగా అనిపిస్తోందని అన్నారు. లోకేష్ కి ఎన్టీఆర్ కు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని అన్నారు. పప్పు అని గూగుల్ లో కొడితే లోకేష్ ఫోటోలు వస్తున్నాయన్నారు అలాంటి వ్యక్తిని ఒక లెజెండ్ తో పోలిస్తే బాబు పై తెలుగు రాష్ట్రాల ప్రజలు వ్యతిరేకతతో తిరగబడతారని హితవు పలికారు. ఇప్పటికైనా క్రైస్తవులు టిడిపిని నమ్మవద్దని జాన్ బెన్నీ పిలుపునిచ్చారు రాష్ట్రంలోని చర్చిల దైవ సేవకులు, విశ్వాసులు సంయుక్తంగా నిర్ణయించుకుంటే దానికి సీఎం జగన్ కు ఏం సంబంధమని చంద్రబాబును ఆయన ప్రశ్నించారు. తమ పాస్టర్లకు కు రూ. 5వేలను ఇస్తే బాబు కు వచ్చిన ఇబ్బంది ఏమిటి అని అడిగారు తన జేబులో నుంచి ఇచ్చినట్లుగా బాబు బాధ పడిపోతున్నాడు ఏంటి? అని ప్రశ్నించారు. తమ హయాంలో బాబు తానా ఇంట్లో సెమి క్రిస్మస్ లు నిర్వహించినప్పుడు క్రైస్తవ్యం ఎందుకు కావాల్సి వచ్చిందని అడిగారు తన పార్టీలో క్రిస్టియన్ సెల్ ఒకటి ఉందని బాబు కి తెలుసా ? క్రైస్తవ్యాన్ని రాజకీయం చేస్తూ క్రైస్తవ ఓట్ల కోసం కొంతమంది నాయకులను ఏర్పాటు చేసి దళితులు ఎస్సీ ఎస్టీల మనోభావాలు దెబ్బతీసే రీతుల్లో మాట్లాడుతున్నావు అని ప్రశ్నించారు. నువ్వు ఏర్పాటు చేసిన ఆ క్రిస్టియన్ సెల్ ను మత మార్పిడి కోసం పెట్టావా? ఓట్ల రాజకీయం కోసం పెట్టావా? అని అడిగారు. వయసు మీద పడి అధికారానికి దూరం అయ్యే సరికి మతిభ్రమించిన బాబు ఒక పిచ్చి కుక్కల జగన్ పై మురుగు తున్నాడని చెప్పారు. ఇప్పటివరకూ మోసిన టిడిపిలో ఉన్న క్రైస్తవులు ఇప్పటికైనా నా బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు బాబును ఇప్పటివరకు మోశారు ఇక మోసింది చాలు.. అని అన్నారు. అధికార దాహంతో బాబు చేస్తున్న దుష్ట రాజకీయాన్ని తమ క్రైస్తవులే కాకుండా కుల మతాలు రాజకీయాలకతీతంగా రాష్ట్ర ప్రజలంతా సరైన సమయంలో తిప్పికొడతారని అని చెప్పారు. నీవు ఇప్పుడు జగన్ కన్వర్షన్ చేస్తున్నాడని పిచ్చి వాగుడు వాగుతున్నాడు భారతదేశానికి సువార్త అనేది క్రీస్తుశకం 52 వ సంవత్సరం లో వచ్చినది నీ హయాంలో ఎక్కడ క్రైస్తవ కార్యక్రమాలు జరిగితే అక్కడికి వెళ్లి బైబిల్ పట్టుకుని యెహోవా నా కాపరి అన్న విషయం మర్చిపోయావా ఇకనైనా బుద్ధి మారకపోతే రాష్ట్ర ప్రజలు ఊరుకోరని మూడు మతాల మధ్య చిచ్చు పెడతూ ఒక పిచ్చి కుక్క లాగా ఉన్నావు దీనిని ప్రజలందరూ గమనిస్తునారని చంద్రబాబు నాయుడు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

## ఏపీఎస్ఆర్టీసీ డిపోలో డ్రైవింగ్ స్కూలు మూడోవ బ్యాచ్ ప్రారంభం

### డిపో మేనేజర్ ఎస్ కె.అబ్దుల్ సలామ్



**నరసరావుపేట, ప్రజాపాలన :** ఏ పీ యస్ ఆర్ టి సి నరసరావుపేట బస్టాండ్ నందు ఏర్పాటు చేసిన హెవీ మోటార్ డ్రైవింగ్ స్కూల్ లో ఇప్పటివరకు రెండు బ్యాచ్ లు శిక్షణ పూర్తి చేసుకున్నారు. అతిత్వరలో మూడవ బ్యాచ్ ప్రారంభిస్తున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు. నరసరావుపేట పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని లైట్ లైసెన్స్ కలిగిన డ్రైవర్లు హెవీ లైసెన్స్ పొందుటకై శిక్షణ కొరకు ఏ పీ యస్ ఆర్ టి సి డ్రైవింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ ను, డిపో మేనేజర్ ని సంప్రదించవలసినదిగా తెలియజేసినారు సంప్రదించవలసిన సెల్ నెంబర్లు 7382896038, 7382897962, 9959225428.

# చేనేతపూరిలో ఇళ్ల పట్టాల పంపిణీ

**వేటపాలెం, ప్రజాపాలన:** స్థానిక మండలం పరిధిలోని చేనేతపూరిలో మంగళవారం ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ వట్టా పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాననభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా వేటపాలెం తహసీల్దార్ కె ఎల్ మహేశ్వరరావు మాట్లాడుతూ లబ్ధిదారులకు ఎమ్మెల్యే కరణం బలరాం కృష్ణమూర్తి చేతుల మీదుగా పట్టాలు పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనాయకులు కరణం వెంకటేష్ బాబు,మాజీ మంత్రి వర్యులు డాక్టర్ పాలేటి రామారావు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి,దేవాంగ కార్పోరేషన్ చైర్మన్ సురేంద్ర, ఎంపిడివో కె నేతాజీ, మాజీ ఎంపీపీ గవిని శ్రీనివాసరావు, సాంబశివరావు,



గోలి గంగాధర్, జిడుగు మస్తాన్, షేక్ షమీమ్, వెంకటేశ్వర్లు,కావూరి రమణా రెడ్డి, హౌసింగ్ అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.





# చంద్రబాబు ఎన్నీ కేసులు పెట్టించినా నిరుపేదలకు సంక్షేమ పథకాలు ఆగవు





- నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి
- కొండకావూరు గ్రామం నందు పట్టాలు పంపిణీ చేసిన నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి.
- కుల ,మత, ప్రాంత,పార్టీలకతీతంగా జగన్మోహన్ రెడ్డి బ్రహ్మాండంగా పాలిస్తున్నారు.- ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి
- ఆకట్టుకున్న చిన్నారుల కవితాంజలి

**నరసరావుపేట. ప్రజాపాలన :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో లేని విధంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ళు లేని అక్క చెల్లెమ్మలు కు గ్రామీణ ప్రాంతాల్లో 1.5 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 1 సెంటు స్థలంలో ఇల్లు నిర్మించి ఇచ్చే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టి దేశ వ్యాప్తంగా అతిరథమహారథులు అందరూ కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని అపర భగీరథుడు గా కీర్తిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 26 లక్షలు ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించి పేదలకు అందించారు . అదే విదంగా తండ్రి అడుగుజాడల్లో నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో 30 లక్షల పై చిలుకు ఇళ్ళ పట్టాలు అక్క చెల్లెమ్మలకు అందించి చరిత్ర సృష్టించారు. ఈ నేపథ్యంలో నేడు నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు ,ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి అత్యంత విధేయులు అయిన డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కొండకావూరు గ్రామంలో 162 ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారికి గ్రామ ప్రజలు పూలవర్షం కురిపించి ,జేజేలు పలుకుతూ తమ స్వగ్రామానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు సీఎం వైయెస్ జగన్మోహన్ రెడ్డి ఇళ్ల పట్టాల పంపిణి పండుగను కానుకగా ఇచ్చారు అని తెలియజేయటకు గర్విస్తున్నాం. అక్క ,చెల్లెమ్మలు పేరుతో 30 లక్షల పై చిలుకు ఇళ్ల పట్టాల పంపిణీ ద్వారా రాష్ట్ర చరిత్రలోనే ఒక సువర్ణధ్యాయాన్ని సృష్టించారని తెలిపారు. సంకల్ప బలం ముందు ఏ విద్రోహశక్తి నిలవలేదు అనటానికి నిలువెత్తు నిదర్శనమ్ .ఈ ఇళ్ల పట్టాల పంపిణి అని తెలిపారు.

చంద్రబాబు నాయుడు ఎన్ని కుయుక్తులు పన్నినా , తన అనుచరులతో ఎన్ని కేసులు పెట్టించిన అదరని, చెదరని చిరునవ్వుతో అన్నిటినీ ఎదుర్కొని మాట తప్పని, మడమ తిప్పని నేత గా నేడు ఈ బృహత్తర కార్యక్రమం ప్రారంభిస్తున్నాం. ఈ గ్రామంలో అక్క చెల్లెమ్మలు పేరు మీద 162 ఇళ్ల పట్టాల పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇప్పుడు రానివారికి ,ఇల్లు లేనివారికి అప్లికేషన్ పెట్టుకోండి 90 రోజుల్లో మీకు ఇల్లు వచ్చేలా చర్యలు తీసుకుంటాం. ఎవరైనా స్థలం ఉంటే ఇల్లు కట్టుకోవటానికి ఆర్థిక సహాయం చేస్తాం, మమ్మల్ని కట్టి ఇవ్వమన్న కట్టిఇస్తాం ఏదైనా ఎంచుకునే అవకాశం మీకే ఇస్తున్నాం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అధికారులు, వైస్సార్సీపీ కార్యకర్తలు, మండల నాయకులు, గ్రామ వైస్సార్సీపీ నాయకులు ,సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# యడ్డీ మార్పుకు సిద్ధమవుతున్నారా



బెంగళూర్, జనవరి 6, (ప్రజాపాలన) : కర్ణాటక ముఖ్యమంత్రి యడ్యూరప్ప తాను పదవి నుంచి తప్పుకోవడానికి మానసికండా సిద్ధమయినట్లే కన్పిస్తుంది. కేంద్ర నాయకత్వం అధికార మార్పు పట్ల ధృఢంగా ఉండటంతో తాను చేయగలిగిందేమీ లేదని కూడా యడ్యూరప్ప భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే తనకు అండగా ఉండేవారి సంఖ్యను పెంచుకునే ప్రయత్నంలో యడ్యూరప్ప ఉన్నారు. తనకు మద్దతు ఎక్కువ ఉందని తెలిస్తే అధిష్టానం కొంత తన మాటకు విలువ ఇస్తుందన్న యోచనలో ఉన్నారు.ముఖ్యమంత్రి పదవి నుంచి తాను తప్పుకోవడం ఖాయమని యడ్యూరప్పకు అవగతమయింది. అందుకే అధిష్టానం ఇప్పటి వరకూ తనకు మంత్రి వర్గ విస్తరణకు కూడా అనుమతి ఇవ్వలేదు. ఫిబ్రవరి నెల తర్వాత అధికార మార్పిడి ఉండవచ్చన్నది కర్ణాటక బీజేపీలో జోరుగా చర్చ జరుగుతుంది. జనవరి నెలలో కర్ణాటక రాష్ట్రానికి అమిత్ షా రానున్నారు. పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జి అరుణ్ సింగ్ సయితం రానున్నారు. యడ్యూరప్పను మార్చే నిర్ణయం తీసుకుంటారని తెలిసింది. ఇప్పటివరకూ నేరుగా యడ్యూరప్పకు ఈ విషయం చెప్పకపోయినప్పటికీ ఆ రకమైన సంకేతాలను మాత్రం పంపారు. అయితే తాను దిగిపోవడం ఖాయమని తెలిసిన యడ్యూరప్ప తనకు అనుకూలమైన నేత ముఖ్యమంత్రిగా ఉండాలని భావిస్తున్నారు. అందుకోసం ఇప్పటి నుంచే కసరత్తులను ఆయన ప్రారంభించారు. తన వర్గం వారితో ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నారు. అమిత్ షా తో ఎవరెవరు ఏయే అంశాలపై చర్చించాలన్నది యడ్యూరప్ప వారికి దిశానిర్దేశం చేస్తున్నారు. ముఖ్యమంత్రి అభ్యర్థితో పాటు మంత్రివర్గంలో ఎవరు ఉండాలన్న దానిపైన కూడా ముందుగానే చర్చించుకోనున్నారు. తమ అభిప్రాయాలను నేరుగా అమిత్ షాతో చెప్పాలని యడ్యూరప్ప వర్గం భావిస్తుంది. అప్పటికీ అధిష్టానం మొండికేస్తే అప్పటి పరిణామాలను బట్టి నిర్ణయం తీసుకోవచ్చని యడ్యూరప్ప భావిస్తున్నారు. మొత్తానికి ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోవడానికి యడ్యూ?రప్ప సిద్ధమయ్యారు. అయితే తన మనిషినే ఆ పీఠం పై కూర్చెపెట్టాలని మాత్రం గట్టిగా భావిస్తున్నారు. మరి యడ్యూరప్ప ఈ విషయంలో ఎంతవరకూ సక్సెస్ అవుతారో చూడాలి.

# కెప్టెన్ దారెటు..



**చెన్నై, జనవరి 6, (ప్రజాపాలన) :** తమిళనాడులో రజనీకాంత్ తీసుకున్న నిర్ణయంతో అన్ని రాజకీయ పార్టీలు తమ పాత నిర్ణయాలపై పునరాలోచనలో పడ్డారు. ఇప్పటి వరకూ అన్నాడీఎంకే కూటమిలో ఉన్న పార్టీలు అక్కడి నుంచి బయటపడేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందులో ప్రధానంగా డీఎండీకే దాదాపు కూటమి నుంచి బయటకు వచ్చేసినట్లే. డీఎండీకే అధినేత విజయ్ కాంత్ ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయిస్తు న్నారు. బరిలో రజనీకాంత్ కూడా లేకపోతుండటంతో తనకు అవకాశ ముంటుందని కెప్టెన్ విజయ్ కాంత్ భావిస్తున్నారు. అందుకే రాష?ట్రంలోని 234 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ ఇన్ ఛార్జులను ఇటీవల విజయ్ కాంత్ నియమించారు. మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లోనూ విజయ్ కాంత్ పార్టీ అన్నాడీఎంకే కూటమిలో ఉంది. వచ్చే శాసనసభ ఎన్నికల్లోనూ ఈ కూటమి నుంచే బరిలోకి దిగాలని తొలుత భావించింది. అయితే అన్నాడీఎంకే సీట్ల సర్దుబాటులో కొంత ఇబ్బందిని విజయ్ కాంత్ కు కలిగించింది. ఎక్కువ స్థానాలకు ఇవ్వకపోగా, అధికారంలోకి వచ్చినా కూటమిలోని పార్టీలకు మంత్రివర్గంలో స్థానం లేదని తేల్చి చెప్పింది. దీంతో విజయ్ కాంత్ తాను ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నారని తెలిసింది. రజనీకాంత్ రాజీకీయ పార్టీ పెట్టే ఆలోచన విరమించుకోవడంతో తాను సొంతంగానే బరిలోకి దిగాలని కెప్టెన్ భావిస్తున్నారు. జయలలిత, కరుణానిధి వంటి బలమైన నేతలు ఇప్పుడు లేకపోవడం, రజనీకాంత్ కూడా రాకపోతుండటంతో తన ఇమేజ్తో అత్యధిక స్థానాలను గెలుచుకోవచ్చని విజయ్ కాంత్ అంచనా వేసుకుంటున్నారు. ఒంటరిగా బరిలోకి దిగడమా? లేక తానే తృతీయ కూటమిని ఏర్పాటు చేయడమా? అన్న దానిపై సీనియర్ నేతలతో విజయ్ కాంత్ చర్చలు జరుపుతున్నారు. తన నేతృత్వంలోనే తృతీయ కూటమిని ఏర్పాటు చేసి కమల్ హాసన్ పార్టీతో పాటు మరికొన్ని పార్టీలను కూడా కలుపుకుని వెళ్లాలన్న యోచనలో కెప్టెన్ విజయ్ కాంత్ ఉన్నారంటున్నారు. మొత్తంమీద రజనీకాంత్ తాజా ప్రకటనతో అన్ని రాజకీయ పార్టీలు ఊపిరిపీల్చుకున్నాయి. ఎవరి లెక్కల్లో వారున్నారు.

# బర్డ్ ఫ్లూ... భయం..భయం



తిరువనంతపురం, జనవరి 6, (ప్రజాపాలన) : ప్రస్తుతం దేశంలో పలు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ కేసుల సంఖ్య రాను రాను పెరిగిపోతోంది. కేరళ, మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్‌లలో బర్డ్ ఫ్లూ కేసులు బయటపడ్డాయి. ఈ క్రమంలో కేరళలో బర్డ్ ఫ్లూ సోకిన కోళ్లను పాతిపెడుతున్నారు. అయితే ఇలాంటి పరిస్థితిలో పౌల్ట్రీ ఉత్పత్తులైన చికెన్, కోడిగుడ్లను తినవచ్చా అని అందరికీ సందేహాలు కలుగుతున్నాయి. అందుకు వైద్య నిపుణులు ఏమని సమాధానం చెబుతున్నారంటే..?బర్డ్ ఫ్లూనే ఏవియన్ ఫ్లూ అంటారు. ఇది హెచ్5ఎన్1 అనే వైరస్ వల్ల వస్తుంది. ఈ వైరస్ పక్షుల పేగుల్లో ఉంటుంది. అందువల్ల పక్షుల నుంచి పక్షులకు సులభంగా వ్యాప్తి చెందుతుంది. ఇక పక్షుల నుంచి మనుషులకు ఈ వైరస్ చాలా తక్కువగా వ్యాప్తి చెందుతుంది. అయితే బర్డ్ ఫ్లూ మనుషుల నుంచి మనుషులకు సోకే అవకాశాలు చాలా స్వల్పంగా ఉంటాయి. అయినప్పటికీ ఇన్‌ఫెక్షన్ ఉన్న కోళ్లను లేదా వాటి మాంసాన్ని లేదా గుడ్లను ముట్టుకుంటే మనుషులకు ఈ వైరస్ సోకవచ్చు. దీంతో మనుషుల్లో పలు లక్షణాలు కనిపిస్తాయి.బర్డ్ ఫ్లూ సోకితే దగ్గు, డయేరియా, శ్వాసకోశ సమస్యలు, జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, ముక్కు నుంచి నీరు కారడం, గొంతు సమస్యలు వస్తాయి. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యున్ని సంప్రదించాలి. ఇక ఇలాంటి పరిస్థితిలో కోడి మాంసం, గుడ్లను తినవచ్చా.. అంటే తినవచ్చు. కాకపోతే మార్కెట్ నుంచి వాటిని తెచ్చాక చేతులను, అవి తాకిన శరీర భాగాలను శుభ్రం చేసుకోవాలి. అలాగే గుడ్లను అయితే బాగా ఉడకబెట్టాలి. ఇక చికెన్ అయితే 70 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద 30 నిమిషాల పాటు ఉడకాలి. అలా ఉడికించి తింటే ఏమీ కాదని వైద్యులు తెలిపారు.

# పవన్ ముద్ర పోయేదెలా...



**విజయవాడ, జనవరి 6, (ప్రజాపాలన) :** పవన్ కల్యాణ్ ఆ ముద్ర నుంచి తప్పించుకోలేకపోతున్నారు. ప్యాకేజీ తీసుకున్న నేతగా ఆయనపై చేస్తున్న విమర్శలు రోజురోజుకూ ఎక్కువవుతున్నాయి. నిజానికి పవన్ కల్యాణ్ ప్యాకేజీ తీసుకున్నాడా? లేదా? అన్నది పక్కన పెడితే యాధృచ్ఛికంగా జరిగిందో? లేదో? తెలియదు కాని ఆయన వ్యవహారం చూస్తే అనుమానం కలగక మానదు. పవన్ కల్యాణ్, నారా లోకేష్ ఒకే అంశంపై పర్యటనలు చేయడం ఇందుకు మరింత ఊతమిచ్చింది. విమర్శలకు మరింత తావిచ్చింది. రైతు సమస్యలపై పవన్ కల్యాణ్ మచిలీపట్నం పర్యటన చేపట్టారు. నివార్ తుపాను బాధితులకు నష్ట పరిహారం చెల్లించాలన్నద ఆయన ప్రధాన డిమాండ్. కానీ నివార్ తుపాను వచ్చిన సందర్భంలోనే ముఖ్యమంత్రి జగన్ డిసెంబర్ 31వ తేదీ లోగా నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని అధికారులను ఆదేశించారు. అసెంబ్లీలో కూడా జగన్ ఇదే విషయాన్ని చెప్పారు. కానీ నష్టపరిహారం చెల్లించడానికి ఒకరోజు ముందు పవన్ కల్యాణ్ మచిలీపట్నం వచ్చి కలెక్టర్ కు వినతి పత్రం అందించడం చర్చనీయాంశమైంది. ఇక రైతు సమస్యల కోసం వచ్చిన పవన్ కల్యాణ్ ను ప్యాకేజీ తీసుకునే వచ్చారని ముఖ్యమంత్రి జగన్ దగ్గర నుంచి మంత్రుల వరకూ అందరూ విమర్శించారు. పవన్ కల్యాణ్ పర్యటన కాకతాళీయంగా జరిగినప్పటికీ ఆయన పై ప్యాకేజీ ముద్రను వైసీపీ నేతలు బలంగా వేస్తారు. తిరుపతి ఎన్నికల్లోనూ పవన్ కల్యాణ్ పోటీ చేస్తామని చెప్పడం వెనక టీడీపీకి పరోక్షంగా మద్దతు ఇవ్వడం కోసమేనని వైసీపీ నేతలు చెబుతున్నారు. తిరుపతిలో టీడీపీ సెకండ్ ప్లేస్ లో ఉండాలన్నది పవన్ కోరికంటున్నారు. పవన్ కల్యాణ్ టీడీపీ నుంచి విడిపోయి బీజేపీతో పొత్తు పెట్టుకున్నప్పటికీ ఆయనపై తెలుగుదేశం పార్టీ అనుకూల ముద్ర మాత్రం చెరి?గి పోలేదు. పవన్ కల్యాణ్ పరిస్థితి చూస్తే వచ్చే ఎన్నికల్లో టీడీపీతో పొత్తు పెట్టుకుని వెళ్లాలని గట్టిగా భావిస్తున్నట్లు సమాచారం. అయితే అందుకు ఇంకా సమయం ఉందని, పవన్ కల్యాణ్ ప్రస్తుతానికి బీజేపీతోనే కలసి వెళ్లే ఆలోచనలో ఉన్నారని జనసేన పార్టీ నేత ఒకరు చెప్పారు. మొత్తం మీద పవన్ కల్యాణ్ ఎప్పుడు ఏ పర్యటన చేపట్టిన ఆయనపై ప్యాకేజీ ముద్ర మాత్రం చెరిగి పోవడం లేదు.

# ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటాం: డీస్పీ



**నరసరావుపేట: ప్రజాపాలన :** పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ ఇబ్బందులను పరిష్కరించేందుకు తగు చర్యలు తీకుంటున్నట్లు నరసరావుపేట డీస్పీ విజయ భాస్కర్ అన్నారు. బుధవారం పట్టణంలోని మల్లమ్మ సెంటర్ నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో ట్రాఫిక్ మరింత ఝటిలంగా మారె అవకాశం ఉన్నందున స్వయంగా పరిశీలిస్తున్నానన్నారు. త్వరలో వ్యాపారస్తులతో మీటింగ్ పెట్టి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో 1వ పట్టణ సీఐ ప్రభాకర్, 2వ పట్టణ సీఐ కృష్ణయ్య, ఎస్ఐ లు లక్ష్మినారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు ఉన్నారు.

# దేవాలయాలపై దాడులు కిరాతకం : బాలకృష్ణ

**హిందూపురం, జనవరి 6 (ప్రజాపాలన) :** ఆంధ్రప్రదేశ్‌లో వరుసగా హిందూ ఆలయాలపై దుండగులు దాడులు చేస్తూ విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారని.. చాలా కిరాతకమని టీడీపీ ఎమ్మెల్యే బాలకృష్ణ అన్నారు. బుధవారం హిందూపురంలో పర్యటిస్తున్న ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటనను పూర్తిగా ఖండించమేకాదు.. విగ్రాహాలను ధ్వంసం చేస్తున్న వారి చేతులు ఖండించాలన్నారు. ఇప్పటి వరకు సుమారు రాష్ట్రంలోని 127 గుళ్లపై అనేక రకాల దాడులు జరిగాయన్నారు. విజయవాడ ఇంద్రకీలాద్రిలో రథంపై మూడు వెండి సింహాలు మాయమయ్యాయని, దానిపై ప్రభుత్వం పట్టించుకోలేదని, అంతర్వేధిలో రథం దగ్ధం.. శ్రీరాముడు, సీత విగ్రహాల ధ్వంసం ఇలా చాలా జరుగుతున్నాయని మండిపడ్డారు. ఒక్క అవకాశం ఇవ్వమంటే ప్రజలు ఇచ్చారని, మరి రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందా? అని బాలయ్య ప్రశ్నించారు. ఒకసారి మనమంతా ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో యువత, రైతులు, కార్మికులు.. అందరూ అన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని.. వినాశకాలే విపరీత బుద్ధి అని, ఇప్పటినుంచే వైసీపీ పతనం ప్రారంభమవుతుందని బాలకృష్ణ వ్యాఖ్యానించారు.

# రాముడి పేటెంట్ కోసం ప్రయత్నాలు

**విజయవాడ, జనవరి 6, (ప్రజా పాలన)) :** శ్రీరాముడు దేవుడు. లోకాభిరాముడు. ఆదర్శ పురుషుడు. అటువంటి రాముడు ఏం చేశాడు అంటే దుష్ట సంహారం చేసి రావణుడిని నిర్జించాడు అని పురాణాలు చెబుతాయి. అధునిక కాలంలో రాముడు చాలానే చేశాడు. రెండు సీట్లు ఉన్న బీజేపీకి ఏకంగా 303 సీట్లు ఇచ్చేశాడు. ఇప్పటికి నాలుగు సార్లు అధికారంలోకి వచ్చేలా దీవించాడు. ఇంకా కరుణ ఉంటే మరిన్ని సార్లు కూడా ఛాన్స్ ఇస్తాడేమో. అటువంటి రాముడికీ రాజకీయాలకూ చాలా పెద్ద అనుబంధమే ఉంది. అందుకే మరి తామూ వీర భక్త హనుమంతులమేని ఏపీలోని విపక్షాలు ఇపుడు రాముణ్ణి శరణు కోరుతున్నాయి. హిందుత్వా అజెండా అంటే అది కచ్చితంగా బీజేపీదే. దాని మీద పేటెంట్ హక్కులన్నీ కూడా ఆ పార్టీకి ఉన్నాయి. ఒక నాడు మత రాజకీయాలను సహించేది లేదు అని గర్జించిన చంద్రబాబే ఇపుడు జెండా మార్చేశారు. జై హిందూత్వ అంటున్నారు. నామాలు ఎక్కువ పెట్టి మరీ బీజేపీని మించిపోవాలని చూస్తున్నారు. నిజానికి



రామతీర్థాలు విగ్రహ విధ్వంస ఘటన విషయంలో బీజేపీ ఒక మాదిరిగానే స్పందించింది.

కానీ టీడీపీ ఆ పార్టీకి షాక్ ఇచ్చేలా పావు లు కదిపింది. ఏకంగా చంద్రబాబు హైదరాబాద్ ని వీడి రామతీర్థానికు వచ్చి మరీ చేసిన రచ్చతో తొలి షాక్ కాషాయం పార్టీకే తగిలింది. ఉమ్మడి ఏపీ విభజన తరువాత విజయనగరం జిల్లాలోని రామతీర్థా లుకు మహర్దశ వచ్చిందని అంతా సంతోషించారు. ఎందుకంటే ఉత్తరాంధ్రా భద్రాద్రిగా ఈ ఆలయం పేరు పొందింది. అంతా కలసి అధి కారికంగా శ్రీరామనవమి వేడుకలను రామతీర్థాలులో జరపమని నాటి సీఎం చంద్రబాబుని కోరారు. కానీ చంద్రబాబు ససేమిరా అనడ మే కాదు, కడప జిల్లా ఒంటిమెట్ట కోందండ రామాలయాన్ని ఎంపిక చేశారు. దాంతో ఈ ప్రాంతీయులు ఆస్తిక జనులు చాలా బాధపడ్డారు. కనీసం ఆలయాన్ని అభివృద్ధి చేయమన్నా కూడా అసలు పట్టించుకోలేదు. చంద్రబాబు ఎన్నో సార్లు విజయనగరం జిల్లాకు వచ్చారు కానీ ఏనాడు రామతీర్థాలు ఎక్కడ ఉందని వాకబు చేయులేదని విమర్శలు ఉన్నాయి. ఇపుడు మాత్రం తగుదునమ్మా అంటూ ఆయన తన పరివారంతో రామతీర్థాలుకు వేంచేసి రాజకీయ రచ్చకు దిగిపోయారని అంటున్నారు. ఎవరు చేశారో తెలియదు కానీ రాముల వారి శిరస్సుని ఖండించడం మాత్రం దారుణమైనది. అంతకంటే దారుణమైనది ఈ రాజకీయ రచ్చ అని ఆస్తిక జనులు అంటున్నారు. ఇలా రాముడి మీద ప్రేమ ఒలకబోస్తున్న రాజకీయ జీవులకు ప్రసాదం మీదనే భక్తి ఉందని కూడా సెటైర్లు పడుతున్నాయి. మరో మూడు నెలల్లో శ్రీరామ నవమి రాబోతోంది. ఇప్పటికైనా ఈ ఆలయాన్ని అభివృద్ధి చేసి గట్టి నిఘాను పెట్టాలని, ఉత్తరాంధ్రా ప్రజలంతా తరలివచ్చేలా రవాణా సదుపాయాలను పెంచాలని అంతా వైసీపీ సర్కార్ ని కోరుతున్నారు. మొత్తానికి రాముడి ఆశీస్సులు ఎవరికి ఉంటాయన్నది ఇప్పటికైతే తెలియదు కానీ దేవుళ్ళను, దేవతలను వారి మానాన వదిలిపెడితే అంతకంటే భాగ్యం వేరు ఉండదని భక్త జనుల నుంచి వినిపిస్తున్న మాట.

# అప్పుల్లో రైతులు..!

**అనంతపురం, జనవరి 6, (ప్రజా పాలన) :** డబ్బుల్లేకపోయినా ప్రభుత్వమిచ్చిన నేతన్న నేస్తం రూ.24 వేలుకు తోడు రెండు వేలు తక్కువ వస్తే బయట వేరే వారి నుంచి అప్పు తెచ్చి బ్యాంకులో ముందున్న అప్పు మొత్తం చెల్లించాం. కొత్తగా అప్పు ఇవ్వండి సార్ బ్యాంకు అధికారులను ప్రాధేయపడ్డాం. చేనేత కార్మికులకు కొత్తగా రుణం ఇచ్చేది లేదంటూ వారు తెగేసి చెప్పారు. ఈ క్రమంలో బయట బాకీవాళ్ల ఒత్తిడి ఎక్కువైంది. దీనికితోడు లాక్‌డౌన్ సమయంలో పనిలేక కుటుంబం గడవటమే కష్టమైంది. బయట చేసిన రూ.4 లక్షలకు నెలకు రూ.8 వేలు వడ్డీ కట్టాల్సి వచ్చింది. పది నెలలుగా ఇంటి అద్దె కూడా కట్టలేదు. కుటుంబ పోషణ భారం అయింది. ఈ సమస్యలను తాళలేక నా భర్త ఇంట్లోనే మగ్గానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయాం. నాకు ఆరోగ్యం బాగోలేదు. ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. వారిలో ఒకరు మూడో తరగతి, ఇంకొకరు ఒకటో తరగతి చదువున్నారు. ఈ పరిస్థితుల్లో ఏమి చేయాలో తెలియక నిత్యం నరకయాతన అనుభవిస్తున్నాం' అం టూ అనంతపురం జిల్లా ధర్మవరం లోని సంజరు నగర్‌కు చెందిన చేనేత కార్మికుడు అవ్వారు బాలాజీ భార్య కన్నీటి పర్యంతమైంది. చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోవడంతో వేలాది మంది నేతన్న కుటుంబాల ఆర్థిక పరిస్థితి ఈ విధంగానే ఉంది. అప్పుల బాధతో జిల్లాలో గతేడాది మొత్తం 14 మంది చేనేత



కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. వారిలో నలుగురు గత నెలలో బలవన్మరణం చెందారు. ఈ పరిస్థితి చేనేత సంక్షోభం తీవ్రతకు అద్దం పడుతోంది. ఆత్మహత్య చేసుకున్న వారి కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఏ మాత్రమూ సాయం అందడం లేదు. దీంతో, వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. సంక్షోభంలో ఉన్న చేనేత రంగం కోవిడ్ లాక్‌డౌన్ కారణంగా మరింత దయనీయంగా మారింది. లాక్‌డౌన్‌తో వస్త్ర దుకాణాలన్నీ మూతపడ్డాయి. ఈ సమయంలో చేనేత కార్మికుడికి పనిలేకుండా పోయింది. మార్చి నుంచి ఆగస్టు వరకు ఇదే పరిస్థితి కొనసాగింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నేతన్న నేస్తం పథకం కింద ఇచ్చిన రూ.24 వేలతో కొంతకాలం జీవనం నెట్టు కొచ్చారు. అయినా, ఈ సాయం నేతన్నలను ఆదుకోలేక పోయింది. ఆరు నెలల పాటు ఉపాధి లేకపోవడంతో సమస్యలు అధికమయ్యాయి. లాక్‌డౌన్ ఎత్తివేసిన తర్వాత కూడా వ్యాపారాలు ఊపందుకోలేదు. గతంతో పోలిస్తే 50 శాతం మాత్రమే డిమాండ్ ఉన్నట్టు వ్యాపారులు చెబుతున్నారు. పెళ్లిళ్ల సీజన్ కావడంతో గత రెండు మాసాలూ కొంత పని లభించింది. ఈ నెల మళ్లీ అన్‌సీజన్ మొదలు కావడంతో చేనేత కార్మికుల కష్టాలు మళ్లీ తీవ్రం అయ్యాయి. పని ఉన్నా కార్మికులకు రోజుకు రూ.150 మించి కూలి గిట్టడం లేదుకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద పెద్ద పరిశ్రమలకు రుణమాఫీలు, కొత్తగా రుణాలు ఇచ్చాయి. చేనేత పరిశ్రమకు అటువంటి ప్రోత్సాహకం ఇవ్వలేదు. నేతన్న నేస్తం పథకం కొంత ఉపశమనమే అయినా, చేనేత కార్మికుడికి పూర్తి స్థాయిలో ప్రోత్సాహకం లేదు. చేనేతను కుటీర పరిశ్రమగా గుర్తించాలి. కార్మికుడు నేసిన చీరకు కనీస ధర నిర్ణయించాలి. కేరళ తరహాలో కనీస ధర కంటే తక్కువగా చీర అమ్మకం జరిగితే తగ్గిన మొత్తాన్ని ప్రభుత్వం రాయితీగా ఇవ్వాలి. దీనివల్ల కార్మికుడికి నికరమైన ఆదాయం ఉంటుంది. అప్పులు ఊబిలోకి నెట్టివేయబడకుండా ఉండేందుకు వీలు కలుగుతుంది. నేతన్న బజార్లను ఏర్పాటు చేసి బహిరంగ మార్కెట్‌లో నేరుగా అమ్ముకునే అవకాశం కల్పించాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

# రిజర్వు బ్యాంక్ దృష్టికి చెత్త పంచాయితి

**విజయవాడ, జనవరి 6, (ప్రజా పాలన) :** పథకాల అమలుకు సహకరించడం లేదంటూ కృష్ణా జిల్లాల్లో బ్యాంకుల ముందు అధికారులు చెత్తబోయించిన వివాదం ముదురుతోంది. ఇప్పటికే రిజర్వు బ్యాంకు, కేంద్ర ప్రభుత్వాల ముందుకు ఈ వివాదం చేరింది. కేంద్ర ఆర్థికశాఖ ఏం జరిగిందన్న అంశాన్ని ఆరా తీసింది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన మరో ఒకటి, రెండు శాఖలు కూడా ఆ సంఘటనకు సంబంధించి వివరాలు సేకరించినట్లు తెలి సింది. దీంతో పథకాల అమలులో బ్యాంకర్ల పాత్ర, రాష్ట్ర ప్రభుత్వం అనుసరించాల్సిన అంశాలపై అధికారవర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది. రిజర్వ్‌బ్యారకు మార్గదర్శకాలకు అనుగుణంగా తాము పనిచేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం రూపొందించే కొన్ని పథకాల్లో తమ మాత్ర పరిమితంగానే ఉంటుందని బ్యాంకర్లు చెబుతున్నారు. పేదల కోసం ప్రభుత్వం అమలు



చేసే కార్యక్రమాలకు సహకరిరచాల్సిన బాధ్యత బ్యారకర్లపై ఉరటురదని ప్రభుత్వం వాదిస్తోంది. రిజర్వ్‌బ్యారకు మార్గదర్శకాల్లో కొన్ని రకాల పథకాలకు బ్యారకులు రుణాలు ఇవ్వాలని ఉరదని, ప్రభుత్వం గుర్తిర చిన లబ్దిదారులకు బ్యారకులు కొరత మొత్తాన్ని రుణంగా ఇవ్వాలని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అయితే, ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాలు రిజర్వ్‌బ్యారకు మార్గదర్శకాల్లో లేవని, మానవతా కోణంలో మాత్రమే తాము సహకరిస్తున్నామని బ్యాంకులు చెబుతున్నాయి. బ్యాంకులు రిజర్వ్‌బ్యారకు ద్వారా కేంద్ర పరిధిలోకి వస్తాయని, రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం సంబంధం లేదని ఆ వర్గాలు వివరిస్తున్నాయి. పైగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాల కారణంగా పనిభారం కూడా విపరీతంగా పెరుగుతోందని, గ్రామీణ ప్రారతాల్లోని బ్యాంకుల్లో కొన్నిచోట్ల ఇద్దరు మాత్రమే ఉద్యోగులు ఉన్న పరిస్థితి ఉరదని, వారు దైనందిక లావాదేవీల్లోనే తలమునకలై ఉరటున్నారని, వారిపై పథకాల భారం మరిరత ఇబ్బందులు కలిగిస్తోరదని బ్యాంకర్లు అరటున్నారు. ఇక ప్రభుత్వ వాదన మరోలా ఉరది. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలపై రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి సమావేశాల్లో చర్చ జరుగుతోందని, ఆ సమావేశాల్లోనే లక్ష్యాలను నిర్దేశించుకుంటున్నారని, ఆ మేరకు అమలుకు సహకరించాలనే తాము కోరుతున్నామని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. అయితే, సమావేశాల్లో అంగీకరిస్తున్న బ్యాంకర్లు ఆ తరువాత ముఖం చాటేస్తున్నారని, పదేపదే అడిగినా ఫలితం ఉండటం లేదని చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎస్ఎల్‌బిసిలోగనీ, సబ్ కమిటీలో గానీ ఈ విషయాలపై పూర్తిస్థాయిలో చర్చించాలని ఇరు పక్షాలు నిర్ణయించినట్లు సమాచారం.

# వంశీకి గన్నవరం దూరమేనా?

**విజయవాడ, జనవరి 6, (ప్రజా పాలన) :** గన్నవరం రాజకీయాలు ఎప్పుడూ వేడిగానే ఉంటాయి. నిత్యం గరం గరంగానే ఉంటాయి. అయితే గన్నవరంలో పట్టు సంపాదించేందుకు టీడీపీ ఎలాంటి ప్రయత్నాలు చేయడంలేదు. వైసీపీలో ఉన్న విభేదాలను కనీసం సొమ్ము చేసుకునేందుకు కూడా టీడీపీ నేతలు ధైర్యం చేయడం లేదు. ఉన్న అవకాశాలను వాడుకునేందుకు టీడీపీ నేతలు ప్రయత్నించడం లేదు. దీంతో గన్నవరంపై టీడీపీ ఆశలు వదిలేసుకుందా? లేక సమయం కోసం మరింత వేచి చూడాలని భావిస్తుందా? అన్నది చర్చగా మారింది. గన్నవరం నియోజకవర్గంలో వైసీపీ మూడు గ్రూపులున్నాయి. ప్రస్తుత ఎమ్మెల్యే వల్లభనేని వంశీ టీడీపీ మీద గెలిచి వైసీపీకి మద్దతుగా నిలిచారు. మొన్నటి ఎన్నికల్లో గన్నవరం నుంచి వైసీపీ తరుపున పోటీ చేసిన యార్లగడ్డ వెంకట్రావుకు డీసీఎంఎస్ ఛైర్మన్ పదవి ఇచ్చి జగన్ సంతృప్తి పర్చారు. కానీ వల్లభనేని వంశీ, యార్లగడ్డ వెంకట్రావు వర్గాల మధ్య నిత్యం ఏదో ఒక వివాదం నడుస్తూనే ఉంది.



జగన్ స్వయంగా ఇద్దరి చేతులు కలిపినా కూడా ఫలితం కన్పించడం లేదు. ఏ అధికారిక కార్యక్రమం ఏర్పాటు చేసినా సరే రెండు వర్గాలు ఘర్షణకు దిగుతున్నాయి. తాజాగా పేదలకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమంలోనూ రెండు వర్గాలు కొట్టుకున్నాయి. దీంతో వైసీపీలో ఈ రెండు వర్గాలు ఇక కలిసే అవకాశం లేదని జరుగుతున్న పరిణామాలను బట్టి స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పటికే వల్లభనేని వంశీతో పాటు వైసీపీలోకి వచ్చిన కొందరు నేతలు అసంతృప్తిని బాహాటంగానే వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం బలోపేతానికి నేతలు శ్రమపడాల్సి ఉంది. వల్లభనేని వంశీ పార్టీని వీడి వెళ్లిపోయిన చాలా రోజుల తర్వాత చంద్రబాబు గన్నవరం నియోజక వర్గానికి బచ్చుల అర్జునుడును ఇన్‌ఛార్జిగా నియమించారు. ఆయన గన్నవరంపై పూర్తిగా దృష్టి పెట్టలేకపోతున్నారు. బలమైన, ఇమేజ్ ఉన్న వల్లభనేని వంశీ ని ఎదుర్కొనాలంటే ఇప్పటి నుంచే శ్రమించక తప్పదు. కానీ టీడీపీ నేతలు మాత్రం ఆ ప్రయత్నాల్లో లేరు. మరి అంది వచ్చిన అవకాశాన్ని టీడీపీ నేతలు ఎందుకు వినియోగించుకోలేకపోతున్నారన్నది ఆ పార్టీ క్యాడర్ కు మాత్రం ప్రశ్నగానే ఉంది.

# పక్క చూపులు చూస్తున్న తాడికొండ

**గుంటూరు, జనవరి 6, (ప్రజాపాలన) :** ఏదైనా నియోజకవర్గంలో గ్రిప్ పెంచుకునేందుకు ఎమ్మెల్యేలు ప్రయత్నిస్తారు. తమకున్న ఐదేళ్ల కాలంలో అందరినీ కలుపుకుని పోతూ వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలుపునకు ప్రయత్నించాలి. అయితే ఇక్కడ మాత్రం ఆ ఎమ్మెల్యే చేతులెత్తిసినట్లే కన్పిస్తుంది. ఆ నియోజకవర్గాన్ని పట్టించుకోవాలంటేనే భయపడిపోతున్నారు. ఆమె తాడికొండ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి. వరస వివాదాల్లో చిక్కుకుంటున్న ఉండవల్లి శ్రీదేవి చివరకు ఆ నియోజకవర్గం అంటేనే విసుగెత్తిపోతున్నారు. తాడికొండ నియోజకవర్గంలో గెలిచిన నాటి నుంచి ఉండవల్లి శ్రీదేవికి మనశ్శాంతి లేకుండా పోయింది. నాన్ లోకల్ కావడంతో ఆమె పై పెత్తనం చేసేందుకు లోకల్ నేతలు అనేకమంది ప్రయత్నించడమే ఇందుకు కారణంగా చెప్పాలి. తాను ప్రాతినిధ్యం వహించే బాపట్ల నియోజకవర్గానికి సంబంధం లేకపోయినా ఎంపీ నందిగం సురేష్ ఈ నియోజకవర్గంపై పట్టు పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. తన వర్గాన్ని ఇక్కడ బలోపేతం చేసుకునే పనిలోనే నందిగం సురేష్ ఉన్నారు. ఇక మరో సీనియర్ నేత డొక్కా మాణిక్యవరప్రసాద్ సయితం వైసీపీ కండువా కప్పుకున్న నాటి నుంచి ఈ నియోజకవర్గంపైనే కన్నేశారు. ఉండవల్లి శ్రీదేవి ఎంత రాజీ ప్రయత్నాలు చేసినా వివాదాలు ఆగడం లేదు. ఆ నియోజకవర్గంలో తరచూ ఏదో ఒక ఘటన జరిగి ఆమె కార్నర్ అవుతున్నారు. ఇసుక వివాదం, పేకాట క్లబ్బుల నిర్వహణ, ఆడియో టేపుల బయటకు రావడం వంటి వాటితో ఉండవల్లి శ్రీదేవి సతమతమవుతున్నారు. ఇటీవల వెలగపూడిలో ఎస్సీ వర్గంలోని రెండు సామాజికవర్గాల మధ్య జరిగిన ఘర్షణ సయితం ఉండవల్లి శ్రీదేవికి చికాకు తెప్పించింది. ఈ వివాదంలోనూ ఆమె ప్రమేయం లేకపోయినా బాధితుల ఎమ్మెల్యే ఫెయిల్యూర్ గానే చూస్తున్నారు. ఏ నిర్ణయం తీసుకోలేకపోతున్నానని ఉండవల్లి శ్రీదేవి సన్నిహితుల వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద రాజకీయాలపై ఉండవల్లి శ్రీదేవికి వెగటు పుట్టినట్లే కన్పిస్తుంది. తన ప్రమేయం లేకుండా జరుగుతున్న సంఘటనలను తనకు అంటగట్టడంపై ఆమె మనస్తాపానికి గురవుతున్నారు. మొత్తం మీద వచ్చే ఎన్నికల్లో ఆమె ఈ నియోజకవర్గానికి గుడ్ బై చెప్పేస్తారన్న టాక్ పార్టీలోనే బలంగా వినపడుతుంది.

# వెలగపూడి విషయంలో రాంగ్ స్టెప్ పడిందా..?

**విశాఖపట్టణం, జనవరి 6, (ప్రజా పాలన) :** విశాఖ సిటీలో ఆది నుంచి టీడీపీకి గట్టి బలం ఉంది. దీన్ని మరో విజయవాడగా చెప్పుకుంటారు. వ్యాపారం నిమిత్తం ఇక్కడకు వలస వచ్చిన కమ్మ సామాజికవర్గం నేతల డామినేషన్ అండర్ కరెంట్‌గా రాజకీయాల మీద ఉంటుంది. దాంతో వారిని టచ్ చేయడం అంత ఈజీ కాదు, కానీ వైసీపీ బిగ్ రిస్కే చేసింది. కమ్మ సామాజిక వర్గానికి చెందిన తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబుని టార్గెట్ చేసింది. అయితే ఆ ఆపరేషన్ ఫెయిల్ అయి ఇపుడు వైసీపీ విల విలలాడుతోంది. పైగా సెల్ఫ్ గోల్ వేసుకున్నట్లు అయింది. విశాఖకు వెలగపూడి రామకృష్ణ వలస వచ్చిన నాయకుడే. ఆయన లిక్కర్ వ్యాపారిగానే ముందు పరిచయం. ఆ తరువాత రాజకీయాల్లోకి వచ్చి మూడు సార్లు ఎదురులేని ఎమ్మెల్యేగా గెలుస్తున్నారు. ఆయన గతాన్ని తవ్వి వంగవీటి రంగా హత్య కేసులో ఏ 11 ముద్దాయి అని విశాఖ వాసులకు వైసీపీ గుర్తు చేస్తోంది. కానీ ఆయన గతం కంటే వర్తమానం ముఖ్యమనుకునే జనాలు ఎమ్మెల్యేను చేశారు. ఆయన కూడా బడుగు వర్గాల మన్ననలు అందుకుని వారి మద్దతుతోనే వరసగా గెలుస్తూ వస్తున్నారు. వెలగపూడి రామకృష్ణ ఒక విధంగా తూర్పు నియోజక వర్గంలో పాతుకుపోయారు. ఆయన్ని కదపడం అంటే కష్టమే. దాంతో ఆయన మీద చేసిన భూ ఆక్రమణల ఆరోపణలు బూమరాంగ్ అవుతున్నాయి. హత్యా రాజకీయాల మీద ఆరోపణలు కూడా ఇపుడు అనవసరం అని జనమే తేల్చేస్తున్నారు. విశాఖ సిటీలో టీడీపీ తరఫున గెలిచిన నలుగురు ఎమ్మెల్యేలలో గట్టిగా నిలిచి వైసీపీకి తొడగొట్టి మరీ సవాల్ చేసిన నేతగా వెలగపూడి రామకృష్ణ ని చూస్తున్నారు. వైసీపీ దెబ్బకు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు లాంటి వారు సైలెంట్ అయ్యారు. గణబాబు లాంటి స్థానిక బలం ఉన్న ఎమ్మెల్యేలు గప్ చిప్ అయ్యారు. కానీ వెలగపూడి మాత్రం బస్తీ మే సవాల్ అంటున్నారు. అంతే కాదు ఏకంగా విశాఖ వైసీపీకి పెద్ద దిక్కుగా, జగన్ తరువాత అంతటి నేతగా ఉన్న విజయసాయి రెడ్డినే సవాల్ చేయడాన్ని వైసీపీ నేతలు అసలు తట్టుకోలేకపోతున్నారు. వెలగపూడి రామకృష్ణ దారికి రాకపోగా గట్టిగా నిలబడడం తమ్ముళ్లకు కూడాబూస్టింగ్ ఇచ్చేదిగాఉంది. దాంతో వైసీపీ ఆపరేషన్ వెలగపూడి రివర్స్ అయింది అంటున్నారు. ఇపుడు వెలగపూడి రామకృష్ణ విషయంలో దండోపాయం కాదని సామరస్యంగానే కథ నడపాలని వైసీపీ ఆలోచిస్తోందిట. ఆయన్ని చూసీ చూడనట్లుగా వదిలేయడం. ఆయన ఫుల్ సైలెంట్ గా ఉండడం. తద్వారా విశాఖ సిటీ రాజకీయాల్లో వైసీపీ దూకుడుకు అడ్డు లేకుండా చేసుకోవాలనుకుంటోందిట. కానీ ముందే సామరస్యంగా ట్రై చేసి ఉండాల్సింది. ఇపుడు సవాళ్ళ దాకా సీన్ వచ్చాక వెలగపూడి రాజీకి వస్తారు అన్నది ఉత్త మాటే అంటున్నారు. పైగా ఆయన



చంద్రబాబుకు వీర విధేయుడు, నందమూరి కుటుంబానికి ఆప్తుడు, అటువంటి ఎమ్మెల్యే సైలెంట్ గా ఉండడం అసలు జరగదు అంటున్నారు. దాంతో విశాఖలో వైసీపీకి బ్రేకులేయడానికి ఒక్కడు చాలు అన్నట్లుగా వెలగపూడి రామకృష్ణ తయారయ్యారని అంటున్నారు. ఈ పరిణామాలతో పొలిటికల్ మైలేజ్ టీడీపీకి దక్కగా వైసీపీ రాంగ్ రూట్ పాలిటిక్స్ చేసిందన్న పేరు తెచ్చుకుంది.



# ఆ సినిమాల గురించి మాట్లాడనంటున్న రష్మిక!



ఈ ఏడాది సరిలేరు నీకెవ్వరు, భీష్మ వంటి విజయాలతో టాలీవుడ్ టాప్ హీరోయిన్‌గా ఎదిగింది హీరోయిన్ రష్మిక. ప్రస్తుతం ఈమె తమిళ, తెలుగు, కన్నడ, హిందీ భాషల సినిమాల్లో నటిస్తోంది. తాజాగా మరో రెండు పెద్ద చిత్రాల్లో నటించే అవకాశం రష్మికను వరించినట్టు సమాచారం. తాజాగా సోషల్ మీడియా ద్వారా రష్మిక అభిమానులతో టచ్‌లోకి వచ్చింది. అయితే తన కొత్త సినిమాల గురించి మాట్లాడడానికి నిరాకరించింది. నా వర్క్ గురించి మీరు కొత్తగా ఏ విషయాలూ తెలుసుకోలేరు. వారు అనుమతి ఇస్తే తప్ప వాటి గురించి నేను మాట్లాడలేనని రష్మిక పేర్కొంది. రష్మిక ప్రస్తుతం తెలుగులో అల్లు అర్జున్ పుష్ప, శర్వానంద్ ఆడాళ్లు మీకు జోహార్లు సినిమాల్లో నటిస్తోంది.

# ఆ సినిమా చేయనని చెప్తే నాతో బలవంతంగా చేయించారు: నాని



నేచురల్ స్టార్ నాని 'అష్టాచమ్మా' సినిమాతో హీరోగా కెరీర్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ సినిమా హిట్ అవడంతో వరుస అవకాశాలు నాని తలుపు తట్టాయి. ఈ క్రమంలో రెండో సినిమాగా "రైడ్" అనే సినిమా చేసాడు. తనీష్ మరో హీరోగా అక్ష – శ్వేతబసు ప్రసాద్ లు హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం పర్వాలేదు అనిపించుకుంది. నాని కి మాత్రం మంచి పేరునే తెచ్చిపెట్టింది. రమేష్ వర్మ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి బెల్లం కొండ సురేష్ నిర్మించారు. అయితే ఈ సినిమా వచ్చిన పదకొండేళ్ల తర్వాత తాను 'రైడ్' సినిమాలో బలవంతంగా నటించానని నాని వెల్లడించాడు. బెల్లంకొండ సురేష్ తనయుడు సాయి శ్రీనివాస్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'అల్లుడు అదుర్స్' సినిమా ట్రైలర్ ని నాని లాంచ్ చేసాడు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ.. "నా కెరీర్ బిగినింగ్ లో ఒకసారి బెల్లంకొండ సురేష్ నా మాట వినలేదు. అప్పుడు ఆయనకు బాగా కలిసి వచ్చింది. 'రైడ్' సినిమా చేయనని చెప్పడానికి ఆయన ఆఫీస్ కు వెళ్తే బలవంతంగా నాతో ఆ సినిమా చేయించారు. ఆ సినిమా పెద్ద హిట్ అయింది. నాకు కూడా ఆ సినిమా బాగా కలిసి వచ్చింది. ఇప్పుడు 'అల్లుడు అదుర్స్' సినిమా ట్రైలర్ ఆవిష్కరణ చేయమని బెల్లంకొండ సురేష్ అడిగారు. ప్రసాద్ ల్యాబ్స్ లో షూటింగులో ఉంటానని చెప్పాను. అయితే ఆయన నా మాట వినకుండా ప్రసాద్ లాబ్స్ లోనే ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ పెట్టి నాతో ట్రైలర్ రిలీజ్ చేయించారు. ట్రైలర్ చూసిన తర్వాత ఇది కూడా కలిసి వస్తుందని అనిపిస్తోంది" అని పేర్కొన్నాడు.

# తీవ్ర ఆరోపణలు చేసిన డాక్టర్.. మాధవన్ ఘాటు కౌంటర్!



తనపై తీవ్ర ఆరోపణలు చేసిన ఓ మహిళా వైద్యురాలికి ప్రముఖ హీరో మాధవన్ ఘాటు కౌంటర్ ఇచ్చాడు. మాధవన్ డ్రగ్స్‌కు అలవాటు పడ్డాడని, మద్యానికి బానిసయ్యాడని తాజాగా ఓ డాక్టర్ సోషల్ మీడియా ద్వారా ఆరోపణలు చేసింది. ఈ వ్యాఖ్యలపై మాధవన్ అంతే తీవ్రంగా రియాక్ట్ అయ్యాడు. వెంటనే మరో డాక్టర్‌ను కలవమని సలహా ఇచ్చాడు. నేను మాధవన్‌కు అభిమానిని. కానీ, అతను ప్రస్తుతం డ్రగ్స్‌కు అలవాటు పడ్డాడు, మద్యానికి బానిసయ్యాడు. అటు కెరీర్‌ను, ఇటు ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటున్నాడు. బాలీవుడ్‌లోకి అడుగు పెట్టినపుడు ఎలా ఉండేవాడు? ఇప్పుడెలా ఉన్నాడు? అతనేం చేస్తున్నాడో అతని మొహం చూస్తేనే అర్థమవుతుందని ఓ మహిళా వైద్యురాలు కామెంట్ చేసింది. ఈ కామెంట్‌పై మాధవన్ స్పందించాడు. ఓహో.. మీరు రోగ నిర్ధారణ చేసేది ఇలాగన్నమాట. పాపం, మీ పేషెంట్లను చూస్తుంటే నాకు జాలేస్తోంది. నువ్వు వీలైనంత త్వరగా డాక్టర్ అపాయింట్‌మెంట్ తీసుకోవడం మంచిదని రిప్లై ఇచ్చాడు.

# 100 శాతం వద్దు 50 శాతం ముద్దు.. స్వామి ఎంత మాటన్నారు?



కరోనా మహమ్మారీ నేపథ్యంలో థియేటర్లు తెరుచుకున్నా జనం కదిలి వస్తారా రారా? అన్న సందేహాలున్నాయి. 50శాతం ఆక్యుపెన్సీతో అయితే భయం లేకుండా థియేటర్లకు వస్తారని భావించిన ప్రభుత్వం అందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే తమిళనాట వంద శాతం ఆక్యుపెన్సీ కావాలంటూ నిర్మాతల నుంచి డిమాండ్ ఊపందుకోవడం దానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంపై సర్వత్రా ఆసక్తికర చర్చ సాగుతోంది. సరిగ్గా ఇలాంటి సమయంలో కోలీవుడ్ టాప్ హీరో అరవింద్ స్వామి చేసిన వ్యతిరేక ప్రకటన సంచలనం అయ్యింది. తమిళనాడు సినిమా హాళ్లలో 100శాతం సామర్థ్యానికి వ్యతిరేకంగా అరవింద్ స్వామి తాజాగా ట్వీట్ చేశారు. పూర్తి సామర్థ్యంతో థియేటర్లను ప్రారంభించాలన్న తమిళనాడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అరవింద్ స్వామి వ్యతిరేకించారు. దళపతి విజయ్ తన సినిమా విడుదలకు ముందే తమిళనాడు ముఖ్యమంత్రి ఎడప్పాడి కె. పళనిస్వామిని వ్యక్తిగతంగా కలిసిన తరువాత తమిళ ప్రభుత్వం నుంచి వంద శాతం ఆక్యుపెన్సీ ప్రకటన వెలువడింది. దళపతి విజయ్ నటించిన మాస్టర్ 13 జనవరి 2021న విడుదలవుతోంది. 100 శాతం ఆక్యుపెన్సీ కి ప్రభుత్వం అంగీకరించడంతో ఈ నిర్ణయాన్ని చాలా మంది నటులు ఇండస్ట్రీ జనం స్వాగతించారు. అయితే దీనిని వ్యతిరేకించే వాళ్లు లేకపోలేదు. ఈ నిర్ణయంపై తీవ్ర విమర్శలు కూడా వస్తున్నాయి. పూర్తి సామర్థ్యంతో థియేటర్లు తెరవడం సరికాదని అందుకు తాను వ్యతిరేకమని తమిళ నటుడు అరవింద్ స్వామి తో పాటు పలువురు ట్విట్టర్ లో అసంతృప్తి వ్యక్తం చేశారు. మహమ్మారి సమయంలో ఇది ప్రమాదం అన్నది అరవింద స్వామి ఉద్దేశం. 100శాతం కంటే 50శాతం మెరుగ్గా ఉన్న సందర్భాలు ఉన్నాయని.. వాటిలో ఇది ఒకటి!! అని ఆయన తమిళ సినిమా హిస్టరీని గుర్తు చేస్తూ ట్వీట్ చేశారు. సినిమా చూసేవారి భద్రతను దృష్టిలో ఉంచుకుని చాలా మంది ట్విట్టర్ యూజర్లు ఆయన దృష్టికోణాన్ని ప్రశంసించారు. ఇంతకుముందు తమిళనాడు ప్రభుత్వం ప్రకటన ప్రకారం... థియేటర్లు.. మల్టీప్లెక్సుల సీటింగ్ సామర్థ్యం ఇప్పటికే జారీ చేసిన ప్రామాణిక ఆపరేటింగ్ విధానాన్ని అనుసరించడం ద్వారా ఇప్పటికే ఉన్న జీరో శాతం నుండి 100 శాతానికి పెంచడానికి అనుమతిస్తున్నామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే 50 శాతం సామర్థ్యంతోనే థియేటర్లలో కొంత సామాజిక దూరం సాధ్యం. వంద శాతంతో సామాజిక దూరం లేకుండా ప్రేక్షకులకు ప్రమాదం పెరుగుతుందన్న భయం వ్యక్తమవుతోంది. ప్రస్తుత పండగ సీజన్ లో దళపతి విజయ్‌మాస్టర్.. శింబు ఈశ్వరన్ రిలీజవుతున్నాయి. దీం తో పూర్తి సామర్థ్యంతో సినిమా హాళ్ళ ను తెరవాలని ప్రభుత్వాన్ని కోరారని తెలుస్తోంది. అయితే దీనిపై తీవ్ర వ్యతిరేకత కొందరిలో వ్యక్తమవుతోంది.



# మెగాస్టార్ ఆఫర్.. పవర్ స్టార్ ఛాన్స్.. బిగ్ బాస్ బ్యూటీ జాక్ పాట్?

'నా నెక్ట్స్ మూవీ 'వేదాళం' రీమేక్ లో నీకో పాత్ర ఇవ్వాలనుకున్నాం. పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్ గురించి ఇప్పటికే డిస్కస్ చేశాం' అని దివి వైద్యకు.. బిగ్ బాస్4 గ్రాండ్ ఫినాలేలో మైండ్ బ్లోయింగ్ న్యూస్ చెప్పారు మెగాస్టార్. అయితే.. అది ఇంకా ఫైనల్ కాలేదుగానీ.. ఈలోగానే పవర్ స్టార్ సినిమాలో క్రేజీ ఆఫర్ కొట్టేసింది ఈ సొట్టబుగ్గల సుందరి. ఈ బిగ్ మల్టీ స్టారర్ అనౌన్స్ చేసినప్పటి నుంచి అటు పవన్ ఇటు రానా అభిమానులు సోషల్ మీడియాలో తెగ సందడి చేస్తున్నారు. హీరోల సరసన నటించే హీరోయిన్లు ఎవరు? అంటూ డిస్కస్ చేస్తున్నారు. మొదలు కాకుండానే.. భారీ హైప్ క్రియేట్ అయిన ఈ సినిమాలో దివికి మంచి రోల్ ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. మలయాళంలో సూపర్ హిట్ అయిన 'అయ్యప్పనమ్ కోషియం' చిత్రాన్ని సాగర్ కె చంద్ర దర్శకత్వంలో తెలుగులో రీమేక్ వేస్తున్న విషయం తెలిసిందే. సితార ఎంటర్ టైన్మెంట్స్ సూర్యదేవర నాగవంశి ఈ సినిమాను నిర్మిస్తుండగా.. తమన్ సంగీతం అందిస్తున్నారు. కాగా.. గత మూడు సీజన్లలో బిగ్ బాస్ లో పాల్గొన్న కంటిస్టెంట్లు అంతో ఇంతో పేరున్నవారే. కానీ.. వారెవ్వరికీ పెద్దగా అవకాశాలు దక్కలేదు. బిగ్బాస్ సీజన్-4లో పాల్గొన్నవారిలో ఎక్కువ మంది తెలుగు ప్రేక్షకులకు పరిచయమే లేరు. కానీ.. ఈ కంటెస్టెంట్లకు మంచి ఆఫర్లు వస్తుండడం విశేషం. ఇప్పటికే సోహైల్ అభిజీత్ మోనాల్ చేతినిండా ప్రాజెక్టులతో బిజీబిజీగా గడుపుతున్నారు. వారి జాబితాలో చేరుతోంది దివి. మరి ముమ్ముందు పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి.

# స్క్రిప్టుకే అన్నికోట్లు తీసుకోనున్నాడా.. దర్శకుడిది బడాప్లానేగా!!



ప్రస్తుతం మల్టీస్టారర్ సినిమాల సందడి తెలుగు పరిశ్రమలో కూడా పుంజుకుంటుంది. కొత్తవాళ్ల దగ్గర నుండి బడా హీరోల వరకు అందరూ మల్టీస్టారర్ సినిమాలకోసం ఇంటరెస్ట్ గానే ఉంటున్నారు. ఈ క్రమంలో పరబాషా సూపర్ హిట్ మల్టీస్టారర్ సినిమాలను టాలీవుడ్ మేకర్స్ వదలకుండా హక్కులు దక్కించుకుంటున్నారు. ఇదివరకే మలయాళం సూపర్ హిట్ 'అయ్యప్పన్ కోషియం' తెలుగు హక్కులను సితార ఎంటర్టైన్మెంట్స్ వారు దక్కించుకున్న సంగతి తెలిసిందే. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రానా ప్రధాన పాత్రలలో నటిస్తున్నారు. ఇటీవలే అధికారిక ప్రకటన వెలువడిన ఈ సినిమా తెలుగు షూటింగ్ సంక్రాంతి తర్వాత అంటే.. జనవరి మూడో వారం నుండి ప్రారంభిస్తారట. అయితే ఈ సినిమా తెలుగు స్క్రిప్ట్ డైలాగ్స్ మాత్రం త్రివిక్రమ్ చేతికి అప్పగించాడు పవన్. మలయాళంలో పద్ధతిగా మంచి విలువలతో డైరెక్టర్ సాచి.. అద్భుతంగా రాసుకొచ్చాడు. అయితే తెలుగులో కూడా తెలుగు జనాలకు దగ్గరగా తెలుగు సంస్కృతికి దగ్గరగా ఉండేలా మార్పులు చేస్తున్నాడట త్రివిక్రమ్. పవన్ కళ్యాణ్ అయ్యప్పన్ పాత్రలో రానా కోషి పాత్రలో నటించనున్నారు. తాజాగా సమాచారం ప్రకారం.. ఈ రీమేక్ స్క్రిప్ట్ కోసం త్రివిక్రమ్ పది కోట్లకు పైనే పుచ్చుకోనున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. అంతేగాక సినిమా విడుదలై వసూళ్లు రాబడితే అందులో కూడా ఆయనకు వాటా ఉండబోతుందని ఇండస్ట్రీ టాక్. స్క్రిప్ట్ మాత్రమే బలంగా ఉండేలా చూసుకుంటున్నారు నిర్మాతలు. అందుకే దర్శకత్వ బాధ్యతలను జనాలకు సరిగా పరిచయం లేని సాగర్ కే చంద్ర చేతిలో పెట్టారట. ప్రస్తుతం ఇద్దరు హీరోలు అయ్యప్పన్ కోషియం రీమేక్ లో నటించేందుకు రెడీ అవుతున్నారు.

# కేజీఎఫ్-2 టీజర్‌కు ముహూర్తం కుదిరింది!

కన్నడ స్టార్ యశ్ హీరోగా దర్శకుడు ప్రశాంత్ నీల్ రూపొందించిన ఈ చిత్రం విడుదలైన అన్ని భాషల్లోనూ సూపర్‌హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా సీక్వెల్ కూడా దేశవ్యాప్తంగా భారీ క్రేజ్ సంపాదించుకుంది. కేజీఎఫ్: చాప్టర్ 2 షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 8న యశ్ జన్మదినోత్సవం సందర్భంగా జనవరి 8 ఉదయం 10.18 గంటలకు టీజర్‌ను విడుదల చేయబోతున్నట్టు చిత్రబృందం ప్రకటించింది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com